


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 01, జులై, 2023 16 పేజీలు


## గ్రూప్ 4 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



2లో..

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్త- హన్మకొండ:*

నేడు నిర్వహించనున్న గ్రూప్-4 పరీక్షకు అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు పరీక్షా కేంద్రంలోకి వచ్చే అభ్యర్థులు లెవరు సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా జాగ్రత్త పడాలని, అభ్యర్థులు లోపలికి ప్రవేశించి ముందు ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు అని తెలిపారు.

## ఆదివాసి గిరిజనుల చిరకాల స్వప్నం

# నెరవేరింది



2 లో..

**-రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి కేటిఆర్**

*మహబూబాబాద్, జూన్30, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ప్రారంభించిన పొడురైతులకు పట్టాల పంపిణీ ద్వారా ఆదివాసి గిరిజనుల చిరకాల స్వప్నం నేటితో నెరవేరిందని రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటగా తహశీల్దారు కార్యాలయం సమీపంలో మంత్రుల సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, రెడ్యా నాయక్‌లతో కలసి పైలాన్ ప్రారంభించారు. అదేవిధంగా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, డబుల్‌బెడ్‌రూం గృహాలను ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ శశాంక అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొత్తం 67వేల ఏకరాల పొడుభూమికి ఏకకాలంలో పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం కృషిచేస్తుందన్నారు. నీళ్లు, నిధుల, నియామకాలు అమలు చేయడం జరిగిందన్నారు.



వివరాలు 2 లో..

## రాబోవు ఎన్నికల నిర్వాహణకు

# సన్నద్ధం కావాలి

**- వరంగల్ పోలీస్ కమీషర్ ఏ.వీ రంగనాథ్**



*ప్రభాతవార్త- హన్మకొండ:*

రానున్న శాసన సభ ఎన్నికల నిర్వాహణకు పోలీస్ అధికారులు సన్నద్ధం కావాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పిలుపునిచ్చారు. నెలవారి నేర సమీక్షా భాగంగా శుక్రవారం వరంగల్ పోలీస్ కమీషనర్ వరంగల్ కమీషనరేట్ పోలీస్ అధికారులతో కాజిపేటలోని నిట్ సమావేశ ప్రాంగణంలో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ ముందుగా శనివారం నిర్వహించబోయే గ్రూప్ 4 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమీషనర్ అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు పరీక్షలు నిర్వహించబడే కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ క్రైమ్స్ డీసీపీ మురళీధర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు రాష్ట్రష ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షను నిర్వ హించడంలో పరీక్షా కేంద్రాల వద్ద .....

## గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై

# దిశా నిర్దేశం



2లో..

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై హైదరాబాద్ నుంచి టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి సభ్యులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. నేడు జూలై 1(శనివారం)న నిర్వహించే గ్రూప్-4 పరీక్షల నిర్వహణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలు అంశాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## ప్రశ్నించే గొంతులు

# బందీ



2 లో..

- కెటిఆర్ సభ... విపక్షాల అరెస్ట్
- కేంద్రమాజీ మంత్రి బలరాంను హౌజ్ అరెస్ట్

*ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజనలు పోడు భూమలుకు శుక్రవారం మున్సిపల్ మంత్రి కెటిఆర్ పటాట్లఉ అందచేశారు .అయితే మంత్రి రాక సందర్భంగా బిఆర్ఎస్ మిత్రులు అనేక ఉప ఎన్నికల్లో సహకరించిన మిత్రులు బిజెపికి వ్యతిరేకంగా బిఆర్ఎస్‌తోకలిసి నడుస్తున్న స్నేహితులు ఐనా సిపిఐ ,సిపియం పార్టీల నేతలను బిఆర్ఎస్ నమ్మటంలేదు. నమ్మితే అరెస్ట్ చేసెవారు కాదు. ఈపార్టీలపై అపనమ్మకం ఉండటం వల్లనే గురువారం రాత్రియే అరెస్ట్‌లు చేసి వివిద పోలీస్ స్టేసన్లలో నిర్భందించారు.

# ఆదివాసి గిరిజనుల చిరకాల స్వప్నం నెరవేరింది

*మహబూబాబాద్, జూన్30, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి:** కేసీఆర్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం కృషిచేస్తుందన్నారు. నీళ్లు, నిధుల, నియామకాలు అమలు చేయడం జరిగిందన్నారు. హైద్రాబాద్‌లో ప్రజలు త్రాగు శుద్ధిచేసిన నీరు ఆదిలాబాద్ నుండి మహబూబాబాద్ వరకు ప్రతి గిరిజన ఆదివాసి కుటుంబానికి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్నామన్నారు. హరితహారం పేరుతో 5.13లక్షల ఏకరాల అటవీ విస్తరణను పెంచి కొత్త అడవులను ఏర్పాటు చేసి జంగల్ స్ఫూర్తిని నింపామన్నారు. అదేవిధంగా పొడుభూములకు పట్టాలు ఇచ్చి ఈ సీజన్ నుండే రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.68కోట్లతో రైతుబంధు కూడా అమలు చేసిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత పాలకులు గిరిజన తండాలను పట్టించుకోకుండా ఓట్ల సమయంలో మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని వారిని గాలికొదిలేశారన్నారు. రాష్ట్రంలో తండాలను గ్రామపంచాయతీలుగా చేసి, వారి గ్రామంలో వారే పరిపాలించుకునే విధంగా సర్పంచ్‌లను, ఎంపిటిసిలను ఏర్పాటు చేసి, నిధులు వెచ్చించి గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నామని ఈ ఘనత దేశంలో ఎక్కడలేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనె సాధ్యమైందన్నారు. గిరిజనులకు 6శాతం ఉన్న రిజర్వేషన్‌ను 10శాతం పెంచిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. మొత్తం 40లక్షల మంది గిరిజనులకు



పట్టాలు అందజేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన సిఎం కేసీఆర్ చిరస్థాయి వరకు గుర్తుండిపోతారన్నారు. ఉమ్మడి ఆధ్రప్రదేశ్‌లో నిధులు రావాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. జనవరిలో సిఎం కేసీఆర్ మహబూబాబాద్‌లో పర్యటించిన సందర్భంగా రూ.50కోట్లు మున్సిపాలిటి అభివృద్ధి కోసం నిదులు మంజరుచేయడం జరిగిందన్నారు. రూ.6కోట్లతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిజెపి, కాంగ్రెస్ నాయకులు రకరకాల వేషాలతో వచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని వారి మాటలు ఎవరు నమ్మవద్దని అన్నారు. ఒకప్పుడు మానుకోట ఎలా ఉండేదో ఇప్పటి మహబూబాబాద్ ఎలా ఉందో మీరో ఆలోచించుకొవాలని ప్రజలకు సూచించారు. బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ మ్యానిఫెస్టోలో పెట్టి నేటివరకు ఆ ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. ఖాజీ పేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తానని చెప్పి రిపేరు పరిశ్రమ పెట్టి ఈ ప్రాంత ప్రజలను మోసం చేసి ఇప్పుడు వరంగల్‌కు ఏ మోహం పెట్టుకొని వస్తున్నాడని ప్రశ్నించాడు. ఆ కోచ్‌ను గుజరాత్‌కు తరలించాడని ఆరోపించాడు. రాబోయే ఎన్నికల్లో సిఎం కేసీఆర్‌ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పివో అంకిత్, గిరిజనశాఖ కమీషనర్ శ్రీధర్, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, వార్డు కౌన్సిలర్లు గుండా రాజశేఖర్, బొనగిరి గోపిరత్నంగంగాధర్, ఎడ్ల వేణు, వార్డు కౌన్సిలర్లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాబోవు ఎన్నికల నిర్వాహణకు సన్నద్ధం కావాలి

*ప్రభాతవార్త- హన్మకొండ:*

**మొదటి పేజి తరువాయి:** రానున్న శాసన సభ ఎన్నికల నిర్వాహణకు పోలీస్ అధికారులు సన్నద్ధం కావాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పిలుపునిచ్చారు. నెలవారి నేర సమీక్షా భాగంగా శుక్రవారం వరంగల్ పోలీస్ కమీషనర్ వరంగల్ కమీషనరేట్ పోలీస్ అధికారులతో కాజిపేటలోని నిట్ సమావేశ ప్రాంగణంలో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ ముందుగా శనివారం నిర్వహించబోయే గ్రూప్ 4 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమీషనర్ అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు పరీక్షలు నిర్వహించబడే కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ క్రైమ్స్ డీసీపీ మురళీధర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షను నిర్వహించడంలో పరీక్షా కేంద్రాల వద్ద తగు రీతిలో భద్రతా ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని గత అనుభవాలను దృష్టిలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను క్షున్నంగా తనిఖీ నిర్వహించాల్సి ఉంటుందని పోలీస్ కమీషనర్ అధికారులకు సూచించారు. అనంతరం రానున్న ఎన్నికలపై పోలీస్ కమీషనర్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారితో పాటు గతంలో ఎన్నికల సందర్భంగా నేరాలకు పాల్పడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని డబ్బు, మద్యం, గంజాయి, రవాణాతో పాటు బెల్టుషాపులపై అధికారులు నజార్ పెట్టాలని స్టేషన్ పరిధిలో గత నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తుల సమాచారం సేకరించాలని ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు తెలిపారు. సాధారణ పోలీస్ విధులపై పోలీస్ కమీషనర్ అధికారులతో



ప్రస్థావిస్తూ అదికారులు క్రమశిక్షణతో విదులు నిర్వహిస్తూ నైపుణ్యంతో కూడి దర్యాప్తు కొనసాగించాలని ముఖ్యంగా కీలకమైన కేసుల్లో సాక్షుల వాగ్మూలాన్ని వీడియో రికార్డు చేయాల్సిన అవసరం ఉందని నేరస్తులకు శిక్షణ పడేందుకు దర్యాప్తు అధికారులు కచ్చితమైన సాక్షాదారాలను అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో క్రైమ్ డీసీపీ మురళీధర్, ఈస్ట్ వెస్ట్ జోన్ డీసీపీలు కరుణాకర్, సీతారాం, ట్రైని ఐపీఎస్ అంకిత్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు హాజరయ్యారు.

# గ్రూప్ 4 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

*ప్రభాతవార్త- హన్మకొండ:*



**మొదటి పేజి తరువాయి:** నేడు నిర్వహించనున్న గ్రూప్-4 పరీక్షకు అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసు కుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు పరీక్షా కేంద్రంలోకి వచ్చే అభ్యర్థులు లెవరు సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా జాగ్రత్త పడాలని, అభ్యర్థులు లోపలికి ప్రవేశించి ముందు ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు అని తోలిపారు. ఫోటో లేకుండా హాల్ టిక్కెట్ వచ్చినట్లయితో 3 పాస్‌పోర్టు ఫోటోలతో అటిస్టేషన్ చేయించుకొని వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతిస్తామని అన్నారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుండి 5గంటల వరకు పేపర్-2 పరీక్ష ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం 47,978 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకున్నారని అందుకు గాను మొత్తం 161 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 32 రూట్‌లలో 32మంది రూట్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిరాక్స్ సెంటర్లు మూసివేయడం జరుగుతుందన్నారు.

# గ్రూప్-4పరీక్షల నిర్వహణపై దిశా నిర్దేశం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

**మొదటి పేజి తరువాయి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4పరీక్షల నిర్వహణపై హైదరాబాద్ నుంచి టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి సభ్యులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నేడు జూలై 1(శనివారం)న నిర్వహించే గ్రూప్-4 పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ జిల్లా అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు.

**-గ్రూప్-4పరీక్షా కేంద్రాల తనిఖీ..:**

జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్-4 పరీక్షా కేంద్రాలు పట్టణంలోని ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాల, లింగాలఘణపురం మోడల్‌స్కూల్, ఎస్‌పీఆర్ స్కూల్, శ్రీగాయత్రి డిగ్రీ కాలేజీలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని వారితో సమావేశాలు ఏర్పాటుచేసి తీసుకోవల్సిన చర్యలపై ఆదేశాలు జారీచేశామన్నారు. భద్రత తదితర అంశాలు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సందేహాల నివృత్తికి ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.



# ప్రశ్నించే గొంతులు బందీ

*ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్*

**మొదటి పేజి తరువాయి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజనలు పోడు భూమలుకు శుక్రవారం మున్సిపల్ మంత్రి కెటిఅర్ పటాట్లఉ అందచేశారు .అయితే మంత్రి రాక సందర్భంగా బిఅర్ఎస్ మిత్రులు అనేక ఉప ఎన్నికల్లో సహకరించిన మిత్రులు బిజెపికి వ్యతిరేకంగా బిఅర్ఎస్‌తోకలిసి నడుస్తున్న స్నేహితులు ఐనా సిపిఐ ,సిపియం పార్టీల నేతలను బిఅర్ఎస్ నమ్మటంలేదు. నమ్మితే అరెస్ట్ చేసెవారు కాదు. ఈపార్టీలపై అపనమ్మకం ఉండటం వల్లనే గురువారం రాత్రియే అరెస్ట్‌లు చేసి వివిద పోలీస్ స్టేసన్లలో నిర్బందించారు. సిపిఐ సహాయకార్యదర్శి అజయ్‌సారది సిపియం జిల్లాకార్యదర్శి సాదుల శ్రీను ఎన్‌డి రాష్ట్ర నేత మండలవెంకన్న ప్రజాపంథానేత జగ్గన్న,బిజెపి నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ ఠాణాలోబందీలుగా ఉంచారు. కేంద్రమాజీమంత్రి బలరాంనాయక్‌ను హౌజ్ అరెస్ట్‌చేశారు. సిపిఐ సిపియం నక్సల్స్ గ్రూపులు కులసంఘాల నేతలు కాంగ్రెస్ .బిజెపి జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి నాయకుల వరకు అరెస్ట్‌లు చేసి కెటిఅర్ సభ ముగిసిన తర్వాతనే విడుదచేశారు.ప్రభుత్వం చేపట్టిన అబివృద్ధి పనులను ప్రజల్లోకి చెప్పడం కోసమే అదేవిదంగా పోడు పట్టాలు ఇవ్వడం కోసం వచ్చిన కెటిఅర్‌కు తాము ఏమైనా సమస్యలు ఉంటే అవకాశం ఇస్తే చెప్పెవాళ్లం కాని తెలంగాణప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామ్యంను అపహస్యంచేస్తుందని ప్రశ్నించే గొంతులను బలవంతగా అణివేస్తుందని అనేక మంది మేదావులపై అక్రమనిర్బందం కొనసాగిస్తున్నదని ఇందుకోసమేనా.. తెలంగాణ తెచ్చుకుందని సిపియం నేత సాదుల శ్రీను సిపిఐ నేత అజయ్‌సారదిలు ప్రశ్నించారు.అరెస్ట్‌లతో అణిచివెయ్యడం సాద్యంకాదని ఇది చరిత్రఅని అన్నారు. ప్రజాస్వామ్యం బతకాలిఅంటే ప్రతిపక్షాలు బలంగా ఉంటటేనే



బతుకుతుందని కాని బిఅర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా గొంతులను నొక్కుతుందని ఇది ఎంతోకాలం నడువదని ప్రజలు తిరగబడుతారని సిపియం నేత సూర్నపు సోమయ్య ఎన్‌డి నేత మండల వెంకన్నలు అన్నారు.కాంగ్రెస్ నేత కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్‌ను హౌజ్ అరెస్ట్ చేశారు .బిఅర్ఎస్ ప్రభుత్వ తీరుపట్ల విపక్షాలు ప్రజాస్వామిక వాదులు మండి పడుతున్నారు.

**మానుకోట గాయలను గాయపర్చిన కెటిఅర్**

మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందే మానుకోట అనాడు సమైక్యవాదుల కాల్పుల్లో జర్నలిస్టులకుకూడా తుపాకి గాయాలు అయ్యాయి. దీంతో జర్నలిస్టులు ఇండ్లస్థలాలు కావాలని నినాదాలు చేసినా పట్టించుకోకుండానే వెళ్లిపోగా జర్నలిస్టులు నిరసనతెలపడంతోపాటు కెటిఅర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కనీసం తమనుండి వినతిపత్రం కూడా తీసుకోవడానికి ఇష్టపడని కెటిఅర్ తీరుపట్ల జర్నలిస్టులు అదేవిదంగా విపక్షాలు మండిపడ్డాయి.ఇస్తే ఇవ్వడి లేదంటే మీఇష్టం కాని కనీసం మా నుండి వినతిపత్రం కూడా తీసుకోవడాకి కూడా అవకాశం ఇవ్వకపోవడం పట్ల జర్నలిస్టులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.తెలంగాణ రావడంలోమా పాత్ర కూడా ఉందని,మానుకోట గాయాలలో జర్నలిస్టులు కూడా ఉన్నారని జర్నలిస్టులు ఈ ప్రభుత్వంకు గుర్తుచేశారు.

# ఈతకు వెళ్లి బావిలో బాలుడు మృతి

-శవం కోసం గాలిస్తున్న పోలీసులు గ్రామస్థులు -బావిలో నీటి శాతం అధికంగా ఉండడంతో ఆచూకీ ఆలస్యం -రోదిస్తున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు -తిర్మలాపూర్ గ్రామంలో విషాదం



చిట్యాల, జూన్ 30, ప్రభాతవార్త

సరదా కోసం ఈతకు వెళ్లి వ్యవసాయ బావిలో పడి చేరాల బిట్టు(14) అనే బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చేరాల అనిత రాజబాబు దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు బిట్టు మండలకేంద్రంలోని మోడల్ స్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడని తెలిపారు. కడుపు నొప్పిగా ఉండడంతో శుక్రవారం పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉన్నట్లు చెప్పారు. మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలోకి ఈత కోసం వెళ్లినట్లు చెప్పారు. బిట్టు ఇంటి వద్ద కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురై వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూసినట్లు చెప్పారు. బిట్టు బట్టలు, చెప్పులు బయట కనిపించడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సమాచారం అందుకున్న మొగుళ్లపల్లి ఎస్ఐ శ్రీధర్, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో వ్యవసాయ బావి వద్దకు చేరుకొని మృతదేహం కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. బావిలో నీటి శాతం అధికంగా ఉండడంతో శవ ఆచూకీ రాత్రి పొద్దుపోయే వరకు లభ్యం కాలేదు. గ్రామస్థులు నాలుగు విద్యుత్ మోటర్లను అమర్చి నీటిని తోడే ప్రయత్నం చేస్తున్నారు. అయితే బిట్టు తన స్నేహితుడితో వెళ్లాడా..?లేదా ఒక్కడే ఒంటరిగా వెళ్లాడా..?అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటి వరకు తన స్నేహితులు ఎవరు వెళ్లారు అనేది బయటకి పొక్కడం లేదు. బిట్టు మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది, బిట్టు శవం ఆచూకీ కోసం ఇంకా ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి.

## నేరాలు-దారుణాలు

## లావాదేవీల నిలుపుదల సరికాదు

నడిగూడెం, జూన్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులు రైతుల బ్యాంకు లావా దేవీలను నిలుపుదల చేయడం సరికాదని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతుల రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు అయినా అమలు చేయలేదన్నారు. రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుం దన్నారు. రుణమాఫీ అయితేనే బ్యాంకు లావాదేవీలు కొనసాగి స్తామని నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, రైతులు కొనుగోలు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తీసుకోవాల్సి వస్తుం దన్నారు. ఏళ్ల తరబడి పెండి ంగ్‌లో ఉన్న రైతుల రుణమాఫీని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

## కిషోర బాలికల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త, సూర్యాపేట




యూత్ ఫర్ సేవ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం కిశోర బాలికలకు ఆరోగ్యం, రుతుక్రమం, పరిశు భ్రత అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు హైజీన్ కిట్లను అందజేసినట్లు టిపియుఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్‌లు తెలిపారు. కిశోర బాలికలకు గైనిక్ అంశాలపై అవగాహన కొరకు ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ బెల్లంకొండ ప్రియాంక ప్రేమ్ మాట్లాడుతూ కిశోర బాలికలు తమ రుతుక్రమ సమస్యలను, సందేహాలను నిర్భయంగా సంకోచించకుండా ఇంట్లో తల్లులతో, పాఠశాలలో ఉపాధ్యాయినిలతో చర్చించి సందేహాలు నివృతి చేసుకోవాలన్నారు. రుతుక్రమ పరిశుభ్రతను పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, ఈ వయస్సులో ఐరన్‌తో కూడిన ఆహార పదార్థాలను అధికంగా వినియోగించాలని విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి, ఉపాధ్యాయులు దీపాదేవి, పద్మశ్రీ, ఇందిర, సత్యవతి, జ్యోతి, యూన్సీ రాణి, ప్రమీల, ఇందిరమ్మ, తబిత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన

నడిగూడెం, జూన్ 30 ప్రభాతవార్త



మండలంలోని రత్నవరం గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ప్రధాన మంత్రి దిశ కార్యక్రమంలో భాగంగా లేబర్ కార్డు కలిగిన వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 44 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన వారికి శిక్షణతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పీఎం దిశ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. సిఎస్‌సి సెంటర్ ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని వివ రించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, మేకల నాగరాజు, అరుణ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడికి తరలి రండి

నడిగూడెం, జూన్ 30 ప్రభాతవార్త



ఇళ్ల స్థలాలు, పట్టా హక్కులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, గృహలక్ష్మి పథకం అమలు చేయాలని కోరుతూ జూలై 3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడికి వేలాదిగా తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించా లన్నారు. గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యానికి తావు లేకుండా అర్హులందరికీ వర్తించేలా చూడాలన్నారు. ప్రభుత్వ హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సోమ పంగు జానయ్య, రామకృష్ణారెడ్డి, సురేష్, మేరీ, చిట్టెమ్మ, సుజాత, ప్రమీల, వెంకటమ్మ, రాణి, సాయమ్మ, ఆనందరావు పాల్గొన్నారు.

## జూలై 5న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

కోదాడ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త

జూలై 5వ తేదీన స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు డివిజనల్ విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి, నడిగూడెం, మునగాల, చిలుకూరు, కోదాడ మండలాల్లోని ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరు కావాలని కోరారు. నాలుగవ తరగతిలో ఎంపిక చేయడానికి 01.09.2013 నుండి 31.08.2014 మధ్యలో జన్మించి ఉండాలని, మూడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 5వ తరగతిలో ఎంపిక కావడానికి 01.09.2012 నుండి 31.08.2013 మధ్యలో జన్మించి ఉండాలని, 4వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఎంపిక సమయంలో ఆధార్ కార్డు జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. పూర్తి వివరాలకు పిఇటి జి. కొండల్‌రావు ఫోన్ నెంబర్ 99518 45824ను సంప్రదించాలన్నారు. స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ నిర్వహణ కొరకు మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేయుచున్న వ్యాయామ ఉపాధ్యాయులు జూలై 3న ఉదయం 10 గంటలకు కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే సన్నాహక సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### మరో 9 మందికి గాయాలు



మునగాల, జూన్ 30 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందగా మరో 9 మంది గాయపడిన సంఘటన మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన ముంజల రామకృష్ణ భార్య, పిల్లలతో కలిసి స్వంత ఆటోలో కోదాడకు వెళ్తున్న క్రమంలో ఆకుపాముల వద్ద ఆటోను వెనుక నుండి కారు ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ భార్య ముంజల ఉమారాణి, రామకృష్ణ, కూతూరు నిహారిక, ప్రయాణీకులు చల్లా సత్యనారాయణ, రాఘవపూడి దివ్య, కుంభం కోటేశ్వరి, నర్రా నీలమ్మ, నర్రా ప్రమీల, పిడమర్తి పద్మ, పిడమర్తి నాగమణిలు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి తండ్రి మరికంటి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ యాదవ్

# ఇందిరా వృద్ధాశ్రమం సేవలు అభినందనీయం

మునగాల, జూన్ 30 ప్రభాతవార్త

వనపర్తి సేవా దళం ట్రస్టు సభ్యులు కొక్కు వినయ్‌వర్మ తండ్రి కొక్కు వెంకటేశ్వర్లు తృతీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో వయోజనులకు దుస్తులు, బియ్యం దానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ట్రస్టు ఛైర్మన్ వనపర్తి లక్ష్మీనారాయణ ఆశ్రమ నిర్వాహకులు, దాతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా వృద్ధాశ్రమం సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, దాతలు కొక్కు వినయ్‌వర్మ కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కొక్కు లక్ష్మీనారాయణ, బిసి సంఘం నేత కాసాని శివ, ఆశ్రమంలోని వయోజనులు పాల్గొన్నారు.

# నలుగురు నకిలీ మావోయిస్టుల అరెస్ట్

**-పంకెన సర్పంచ్ రూ.5లక్షలు ఇవ్వాలని నకిలీ మావోల బెదిరింపు**

**-స్వాధీన పర్చుకున్న సెల్‌ఫోన్‌లు, మావోయిస్టు లెటర్ పాడ్, కలర్ ప్రింటర్**

**-అభినందించిన ఎస్‌పి, అదనపు ఎస్‌పి, కాటారం డిఎస్‌పి**



**పలిమెల(కాటారం), జూన్ 30, ప్రభాతవార్త**

నకిలీ మావోయిస్టులను అరెస్ట్ చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం చోటుచేసుకుంది. పలిమెల మండలంలోని పంకెన గ్రామ సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్‌కు నలుగురు నిందితుల ఒక మావోయిస్టు లెటర్ పాడ్ ద్వారా రూ.5లక్షల డబ్బు మావోయిస్టు పార్టీకి విరాళంగా ఇవ్వాలని డిమాండ్ చేసి ఇవ్వక పోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు తెలిపారు. వివరాల్లోకి వెలితే..పంకెన గ్రామం పలిమెల మండలానికి చెందిన ఎర్ని సోమయ్యకు హైదరాబాద్‌లో పని చేసేటప్పుడు పరిచయమైన పాలకుర్తి మండలం ఎలుకలపల్లి గ్రామానికి చెందిన చిలుముల తిరుపతి అను ఇద్దరు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండేవారన్నారు. ఇది ఇలా ఉంటే వారిద్దరూ కలిసి ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మావోయిస్టు నెపంతో డబ్బు ఉన్న వ్యక్తులను బెదిరించి ఎలాగైనా సోమ్ము చేసుకోవాలనుకున్నారు. ఇందులో భాగంగా వీరువురు కలిసి మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పంకెన సర్పంచ్‌కి ఒక మావోయిస్టు లెటర్ ద్వారా రూ.5లక్షలు అడుగుదామని అనుకొని అందుకు సంబంధించిన యూట్యూబ్ నందు మావోయిస్ట్ కరపత్రాలను పరిశీలించి ఒక పథకం రచించాలని భావించి దీనికి మరో ఇద్దరు గోదావరిఖనికి చెందిన తిరుపతి బావమరిది అయిన ఈర్ల రాంచందర్, జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు టేకుల సుధీర్ అవసరమని భావించి వీరికి పథకం గురించి వివరించి దీనికి సంబంధించిన మావోయిస్ట్ రెడ్ లెటర్స్‌తో లెటర్ పాడ్ తయారు చేసి జూన్ 15న హైదరాబాద్‌లోని ఒక పోస్టాఫీస్ నుండి పంకెన సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్‌కి, రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్‌కి పోస్ట్ చేశారు. పోస్ట్ చేసిన రెండు రోజుల తరువాత ఒక ఫోన్ నంబర్ నుండి పంకెన సర్పంచ్‌కి ఫోన్ చేసి మరల మావోయిస్ట్ నెపంతో రూ.5లక్షలను కరీంనగర్ బస్టాండ్ నందు ముట్టజెప్పాలని బెదిరించారు. వెంటనే భయభ్రాంతులకు గురైన పంకెన సర్పంచ్ ఆలస్యంగా జూన్ 29న పలిమెల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశాడు. కాగా అదేరోజు పంకెన గ్రామంలో ఏంజరుగుతుందో తెలుసుకుందామని ఈర్ని సోమయ్య గ్రామానికి రాగా పలిమెల పోలీసులకు అందిన సమాచారం మేరకు సోమయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా, ఈపథకంలో ఉన్న మిగతా ముగ్గురిలో తిరుపతిని హైదరాబాద్ నందు, రాంచందర్, సుధీర్‌లను గోదావరిఖని నందు పలిమెల పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి 4ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు, 3మావోయిస్టు లెటర్ ప్యాడ్, ఒక కలర్ ప్రింటర్‌ను స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. నేరస్థులను పట్టుకోవడంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంగా వ్యవహరించిన కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్ రావు, పలిమెల ఎస్ఐ అరుణ్, ఎస్ఐ శివ, కానిస్టేబుళ్ల బాల్‌సింగ్, శ్యామ్, మధు, సమ్మయ్య, అరుణ్, సంతోష్, హోంగార్డ్ తిరుపతిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి, అదనపు ఎస్‌పి వరికోలు శ్రీనివాసులు, కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డిలు అభినందించారు.

# పరిపాలనా సౌలభ్యం కోసం తాసీల్దార్ కార్యాలయం పాఠశాలలో కొనసాగుతుంది

**-మౌళిక వసతుల కోసం నివేదికను అందజేయాలి -గోరు కొత్తపల్లి మండల పరిధికి వచ్చే గ్రామాల వివరాలను జిపిలో రాసి పెట్టాలి -రెవెన్యూ రికార్డులను తరలించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలి -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**రేగొండ, జూన్ 30, ప్రభాతవార్త**

ఇటీవల కొత్తగా ఏర్పాటైన గోరి కొత్తపల్లి మండలంలో తాసీల్దార్ కార్యాలయం కోసం గోరి కొత్తపల్లిలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గల 2గదులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా రేగొండ తాసీల్దార్ షరీఫ్, ఎంపిడిఓ సురేందర్‌లతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పరిపాలన సౌలభ్యం కోసం తాత్కాలికంగా పాఠశాలలో కార్యాలయాన్ని కొనసాగించడం జరుగుతుందని, త్వరలోనే స్థలాన్ని గుర్తించి శాశ్వత కార్యాలయం నిర్మాణం జరుగుతుందని అన్నారు. కార్యాలయానికి కావలిసిన మౌళిక వసతులు, ఫర్నీచర్ కంప్యూటర్‌లు ఇతరత్రా పరికరాల కోసం ఒక నివేదికను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం రేగొండ తాసీల్దార్ కార్యాలయంలో గోరి కొత్తపల్లి మండలానికి సంబంధించిన రెవెన్యూ గ్రామాల మ్యాపులను పరిశీలించారు. ఏడు రెవెన్యూ గ్రామాలతో ఏర్పడిన గోరి కొత్తపల్లి మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీలలో ఒక నోటీసు బోర్డును ఏర్పాటు చేసి గోరు కొత్తపల్లి మండల పరిధికి వచ్చే గ్రామాల వివరాలను ఆబోర్డులో రాసి పెట్టాలని అలాగే ఆయా గ్రామాల రెవెన్యూ రికార్డులను తరలించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలపి జిల్లా కలెక్టర్ తాసీల్దార్, ఎంపిడిఓలను ఆదేశించారు. ఈకార్యక్రమంలో రేగొండ తహశీల్దార్ షరీఫ్, ఎంపిడిఓ సురేందర్, గోరికొత్తపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# కరుణించని వరుణుడు ఆదిలోనే రైతన్నలకు కష్టాలు

**-విత్తనాలను బ్రతికించేందుకు భూముల్లో డ్రిప్పుల ఏర్పాటు**

**చిట్యాల, జూన్ 30, ప్రభాతవార్త**

వరుణుడి కరుణ లేక రైతన్నలు విలవిలాడుతున్నారు. మేఘాలు పలకరిస్తాయని ఆశతో దుక్కులను చదును చేసి పత్తి విత్తనాలు నాటారు. విత్తనాలు నాటిన నుండి మండలంలో ఎలాంటి వర్షపాతం లేకపోవడం వల్ల రైతులు దిగాలు చెందుతున్నారు. మొత్తం మండలంలో సుమారు 15వేల ఎకరాల్లో ప్రతి ఏటా పత్తి పంటను సాగు చేస్తూ ఉంటారని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో వర్షాకాలం ప్రారంభంలోనే దుక్కులు చదును చేసుకున్న రైతులు ముందస్తుగా సుమారు 4వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తి విత్తనాలు నాటినట్లు పేర్కొన్నారు. విత్తిన విత్తనాలను కాపాడుకునేందుకు కొంతమంది రైతులు అనేక పాట్లు పడుతున్నారు. డ్రిప్పుల సహకారంతో దుక్కులను తడిపే ప్రయత్నాలు ముమ్మరం చేసి అనేక తిప్పలు పడుతున్నారు. వర్షాకాలం అయినప్పటికీ వేసవి కాలాన్ని తలపించేలా ఎండలు మండిపోవడంతో కొంతమంది రైతులు విత్తిన విత్తనాలపై ఆశలు వదులుకున్నారు. పగలంతా తీవ్ర ఉష్ణోగ్రతలతో వాతావరణం మండిపోతూ సాయం కాలానికి వే ం ష ా వృ త వె ై ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. వర్షం కోసం ప్రజలు, రైతులు ఎదురు చూసినప్పటికీ చిరుజల్లులు పడి మేఘాలు ముఖం చాటు వేసి వెళ్లిపోతున్నాయి. ఇప్పటికే సాగుకాలం నెల వెనకబడి పోయామని రైతులు ఆందోళనకు గురౌతున్నారు. అయితే ఈఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే సెలవిచ్చారు. ఈవాతావరణం ఇలాగే కొనసాగితే సాగుకాలం మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



## కాటారం వార్త

## పరీక్షల నిర్వాహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-మండలంలో గ్రూప్4 పరీక్ష కేంద్రాల తనిఖీ**



**కాటారం, జూన్ 30, ప్రభాతవార్త**

నేడు జరగనున్న గ్రూప్4 పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వాహణ సాగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు అన్నారు. ఈసందర్భంగా కాటారం మండలంలోని సుందరాజ్‌పేటలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాల, మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్, జడ్పీహెచ్ఎస్, గంగారంలోని మోడల్ పాఠశాలలను డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి, సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్‌లు శుక్రవారం పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో మౌళిక వసతులు, ఇతరత్రా సదుపాయాలను వారు పరిశీలించి తగు సూచనలు చేశారు. వారివెంట ఆయా సెంటర్‌ల నిర్వాహకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహ సభకు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**కాటారం, జూన్ 30, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన ఎమ్మార్పీఎస్ మహసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ సమావేశానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లినట్లు ఎమ్మార్పీఎస్ కాటారం మండల ఇంచార్జ చంద్రగిరి అశోక్, మండల నాయకులు మంతెన చిరంజీవి తెలిపారు.

## మార్కెట్ చైర్మన్ తండ్రికి ఎమ్మెల్యే పరామర్శ

**పరకాల, జూన్ 30, ప్రభాతవార్త**



పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి తండ్రి సాంబయ్యని స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా బండి సాంబయ్య అనారోగ్యంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ఎమ్మెల్యే పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను, దళితబంధు కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ, కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల ధరలను పెంచిన టిఆర్ఎస్ సర్కార్

ప్రభాతవార్త- హన్మకొండ:

బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నదని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సంపత్‌యాదవ్ దుయ్యబట్టారు. పెంచిన నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ ప్రధాన రహదారిలోని గోకుల్ జంక్షన్లో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. నిత్యవసర సరకుల ప్లకార్డులను ప్రదర్శించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బంక సరళ సంపత్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డిజిల్ ధరలు పెంచితే, రాష్ట్రంలోని టిఆర్ఎస్



ప్రభుత్వం పేదలకు అందనంతని విధంగా కూరగాయాలతో పాటు ఉప్పును పప్పులపై ధరను పెంచి పేద ప్రజలను దోచుకుంటున్నదని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు కాకముందే దశాబ్ది ఉత్సవాల పేరిట పార్టీ ప్రచారాన్ని నిర్వహించి ప్రజాధనాన్ని కొల్లగొట్టిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నిత్యవసర సరుకులు, వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్‌పై సబ్సిడీలు అమలు చేస్తే కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సబ్సిడీలను ఎత్తివేసి పేద ప్రజల రక్తాన్ని జలగల్లాగా పీల్చుకుంటున్నాయని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఉదరించనుడు దేశాన్ని ఉద్దరిస్తానని సీఎం కేసిఆర్ 600 కార్ల కాన్వాయ్‌తో మహారాష్ట్రకు వెళ్లి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. మహారాష్ట్రకు వెళ్లి రాష్ట్రానికి సాధించి పెట్టిందో ఎంటో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ జాలీగాపు లక్ష్మయ్య, నాగపూరి లలితమ్మ, చేగొండ రాజ్యలోఇ్మ, కందుకూరి సుగుణ, భీమదేవరపల్లె మండల ప్రెసిడెంట్ శిబిరాల స్వరూపమ్మ, పిన్నింటి సుష్మారెడ్డి, నడికూడ బోగం కమల లలిత, బొల్లు లక్ష్మి, స్వరూప, కలమ్మ కొమురమ్మ, వీరలక్ష్మి, సునీత, మణ్మె వనమాల లావణ్య, స్వరూప పాల్గొన్నారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ధర్నా

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 30 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి శుక్రవారం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు




అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జేఏసీ టెక్నికల్ ఇన్‌చార్జి డా.ఎం.సంగీత్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ డా.టి.నాగయ్య, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ బ్లెస్సీ ప్రియాంక, డాక్టర్‌సుజాత, డాక్టర్ పుల్లా రమేష్, శశిధర్, చీకటి శ్రీనివాస్, డాక్టర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయిని

ప్రభాతవార్త- హన్మకొండ:



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ బాధ్యులు గండ్ర సత్యనారాయణ, వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మొహమ్మద్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## జన గర్జన సభ సన్నాహక సమావేశంలో నాయిని

ప్రభాతవార్త- హన్మకొండ:

జులై 2న ఖమ్మంలో జరిగే జనగర్జన సభపై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిఅధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేంద్‌రెడ్డి పాల్గొన్నారు.




## రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై సమాధానం చెప్పాలి

ప్రభాతవార్త- హన్మకొండ:




కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలలో ఒకటైన ఖాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేని ప్రధాని నరేంద్రమోడి ఈ ప్రాంత ప్రజలకు వరప్రసాదమైన కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం, ఉక్కుఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీలపై ప్రకటణ చేసి వెంటనే ఈ ప్రాంతాలపై ఉపయోగపడేలా చేయాలన్నారు. సిపిఐ సమితి సమావేశంలో శంకర్‌నాయక్, జిల్లా సహాయ కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, ఈగ లావణ్య, బిక్షపతి, రోజా, రాణి, రజిత, మునగాల ఐలయ్య, స్వామి పాల్గొన్నారు.

## ఎల్‌పీహెచ్‌ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు తగవు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 30 ప్రభాతవార్త :

మహబూబాద్‌లో శుక్రవారం కేటీఆర్ పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులో భాగంగా లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్‌సింగ్ నాయక్, గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్, బోడ కిషన్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్యరాజునాయక్, మండల నాయకులని గురువారం అర్ధరాత్రి సమయంలో కేయూ పోలీసులు ప్రీవెంటివ్ అరెస్టు చేయడం జరిగింది. ఈ అక్రమ అరెస్టులను గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్‌సింగ్‌నాయక్ ఖండించారు. ఉన్నటువంటి లోపాలను సవరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనుల భూముల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని తెలిపారు.




## నియోజకవర్గ అభివృద్ధి పనులపై స్పెషల్ చీఫ్‌ను కలిసిన దాస్యం



ప్రభాతవార్త- హన్మకొండ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై శుక్రవారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌ని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూ మంజూరు చేసిన అభివృద్ధి పనులను వీలైనంత త్వరలగా పూర్తి చేసే విధంగా పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కొరకై వినతిపత్రాన్ని సమర్పించినట్లు వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వర్షకాలన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజ్, సీసీ రోడ్ల నిర్మాణం అదేవిధంగా సిటీ సెంటర్లో ఉన్న డంపింగ్ యార్డులను సిటీ బయటకు తరళించే విధంగా కృషి చేయాలన్నారు.

## కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగంలో నీర్లజ్యోత్స్నకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 30 ప్రభాతవార్త :



కేయూ ప్రభుత్వ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో నీర్లజ్యోత్స్నకు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ నీర్ల జ్యోత్స్న "పర్ఫామెన్స్ అప్రైజల్ ఇన్ ఇండియన్ పవర్ సెక్టార్–ఎ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్" అనే పరిశోధన గ్రంథాన్ని ఆచార్య కట్ల రాజేందర్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ జ్యోత్స్న ప్రస్తుతం యూనివర్శిటీ మహిళ కళాశాల సుబేదారిలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. మేనేజ్మెంట్ విభాగంలో యుజీసీ నెట్, సెట్‌లలో ఉత్తీర్ణత సాధించడంతోపాటు పలు అంతర్జాతీయ జాతీయ సెమినార్లలో వ్యాసాలు ప్రచురించారు. చిన్నకొడెపాకకు చెందిన డాక్టర్ జ్యోత్స్నకు కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, డాక్టర్ ఒంటేరు రవీందర్, మహిళా కళాశాల అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.

## గణితంలో కుమార్ రాగులకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 30 ప్రభాతవార్త :



కేయూ గణితశాస్త్ర విభాగం పరిశోధకుడు కుమార్ రాగులకు డాక్టరేట్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.పి.మల్లారెడ్డి ప్రకటించారు. డాక్టర్ కుమార్ రాగుల "న్యూమరికల్ మెథడ్స్ ఫర్ ఎ క్లాస్ ఆఫ్ సింగులర్లీ పట్టర్బుడ్ డిఫరెన్షియల్ డిఫరెన్స్ ఈక్వేషన్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని డా.జీబీఎస్ఎల్.సౌజన్య పర్యవేక్షణలో పూర్తి చేశారు. కుమార్ రాగుల ప్రస్తుతం రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్, బాసర, గణిత విభాగంలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులో పరిశోధనా పత్రాలను ప్రచురించారు. జనగామ జిల్లాకుచెందిన డాక్టర్ కుమార్‌రాగులకు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది స్కాలర్లు విద్యార్థులు తదితరులు అభినందనలు తెలియచేశారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలి

### -జోడోయాత్రలో దొంతి



**చెన్నారావుపేట, జూన్ 30, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. హాత్‌సే హాత్ జోడోయాత్ర మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో కొనసాగింది. గ్రామంలోని కార్యకర్తలు, ప్రజలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయక కేంద్ర, రాష్ట్రం ఒకరిపై ఒకరు నిందలు మోపుతున్నారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. అభివృద్ధి కంటే ఆర్భాటం, హడావుడి ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు నాయకులు ఏకం కావాలన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీని భలోపేతం చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలకు సముచిత లాభం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బడుగు బలహీణ ప్రజానికం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, వేముల సాంబయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, కిరణ్‌గౌడ్, మైనార్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు అమిరోద్దిన్, పల్లాటి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏటుకూరి జయరాజ్, ఎండి. నిజాం, జోర్నెల్, ఏటుకూరి దేవదాసు, రాజు, మంద నరేష్, సురేష్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే పార్టీకి కొండంత బలగం

### - ఎమ్మెల్యే పెద్ది

### - లింగగిరి సర్పంచ్ బిఆర్‌ఎస్‌లో చేరిక

**చెన్నారావుపేట, జూన్ 30, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలే బిఆర్‌ఎస్ పార్టీకి కొండంతా బలగమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్‌తో పాటు మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అలాంట పథకాలకు ప్రజలు ఎంతో ఆకర్షితులు అవుతున్నారని అవినీతి అక్రమాలకు తావు లేకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ఎల్లప్పుడు ప్రజల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఎలాంటి వివక్షత లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ క్రమంలో నాయకులు, కార్యకర్తలంతా కొత్త, పాత అనే తేడా లేకుండా సమన్వయంతో ఉంటూ పార్టీని మరింత అభివృద్ధి చేయాలన్నారు. పనిచేసే కార్యకర్తలకు,



నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, మాజీ ఎంపిపి, మాజీ జడ్పిటిసి జక్క అశోక్, జున్నుతుల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనివాస్, పరకాల రాజన్న, మెడబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తనుగుల బక్కన్న మృతి పార్టీకి తీరని లోటు



**నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త**

నర్సంపేట మండలం నాగూర్లపల్లి గ్రామానికి చెందిన ఎంసీపీఐయు సీనియర్ నాయకులు,నర్సంపేట సొసైటీ మాజీ డైరెక్టర్ తణుగుల బక్కన్న ఆకస్మిక మరణం పార్టీకి,ప్రజా ఉద్యమలకు తీరని లోటని పార్టీ నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు.శుక్రవారం గుండెపోటుతో మరణించిన తనుగుల బక్కన్న మృతదేహాన్ని పార్టీ నాయకత్వంలో కలిసి సందర్శించారు.తొలుత బక్కన్న మృతదేహంపై రెడ్ క్లాత్ కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రాజమౌళి మాట్లాడుతూ నమ్మిన ఆశయం కోసం తొలి నుండి అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లో నడిచాడని,తన జీవన ప్రయాణంలో ఎన్ని ఒడిదుడికులు ఎదురైనా బూర్జువా పీర్టల ప్రలోభాలకు లొంగకుండా చివరి వరకు నీతి నిజాయితితో నిలబడ్డాడు అన్నారు.నాగూర్లపల్లి గ్రామంలో పార్టీ విస్తరణ కోసం తన శక్తిమించి కృషి చేశాడని అన్నారు.ఆయన మృతి పట్ల నర్సంపేట డివిజన్ కమిటీ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తుందని ఆయన ఆశయ సాధన కోసం చివరి రక్తపు బొట్టు వరకు కొనసాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, మాదన్నపేట నాగూర్ల పల్లి గ్రామ పార్టీ నాయకులు, అనుమాల రమేష్, జవాజి చంద్రమౌళి, కందికొండ నరసింహస్వామి, కేశెట్టి శ్రీనివాస్, కర్నే సాంబయ్య, కందికొండ సాంబయ్య, దానం రాజయ్య, ఆకుల రాజేందర్, నాతిచిన్న కట్టయ్య, గాదగోని బాబు, గుర్రం రవి, వక్కల రాజమౌళి, దండు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్షరలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త**

బాలాజీ విద్యాసంస్థలైన అక్షర దస్కూల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్‌డేను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు డాక్టర్స్ వేషధారణతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల అధినేత డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గుర్చిం విద్యార్థులకు ఆరోగ్య సూచనలు ఇస్తూ, డాక్టర్ వృతి యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా రోగులకు సేవ చేయడంలోనే వారికి సంతృప్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, డైరెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ వనజ, బాలాజీ టెక్నోస్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సిఎవో సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# గిరిజన సంక్షేమ గురుకులంలో ఇంటర్మిడియట్ మెదటి సంవత్సరం అవకాశం కల్పించాలి



**నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ఇంటర్మిడియట్ మెదటి సంవత్సరం అవకాశం కల్పించాలని ఆర్‌సివో వెంకన్న ద్వారా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమం గురుకుల కార్యదర్శి డాక్టర్ శ్రీ రోనాల్డ్ రాస్‌కి ఏబివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం ఏబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్మిడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు వివిధ గ్రూపుల్లో అవకాశం కల్పించాలని అన్నారు.చాలా గిరిజన విద్యర్థులతో పాటు ఎస్సి,బిసి విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా చాలామంది విద్యార్థులకు ఆడ్మిషన్ రాకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ జిల్లా కార్యాలయం వద్ద నిరీక్షణ చేస్తున్నారు.అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోని విద్యార్థులకు అవకాశం కల్పించాలని అన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజుల సమయం గడుస్తున్నప్పటికి గురుకుల పాఠవాలలో రెగ్యూలర్ ప్రిన్సిపల్ లేకపోవడం పర్యవేక్షణలోపిస్తుందని అన్నారు.కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గురకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి, ప్రమోద్, వినయ్, ప్రవళిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### - ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట మాజీ ఎంపిటిసి కొక్కుల విజయమొగిళి, పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ ఫలాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడన్నారు. వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు, బీడీ కార్మికులకు, గీతా కార్మికులకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలను ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వరరావు, గ్రామ పార్టీ అద్యక్షుడు దొనపాటి జనార్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ కత్తియాకాంబ్రం, వార్డు మెంబర్ తెప్ప శంకర్, నాయకులు బీరం ప్రభాకర్‌రెడ్డి, ఐలయ్య, మామునూరి విఙ్ఞేశ్వర్, కడారి రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు అందని పంట నష్ట పరిహారం

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**



**ములుగు, జూన్ 30, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో అకాల వర్షాల కారణంగా వేలాది ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత ్వం రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఇచ్చిందని బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. మండలంలోని పాపయ్యపల్లె గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయారని మిర్చి, వరి, మొక్కజొన్న, పుచ్చ, మామిడి వంటి పంటలు సాగు చేసిన రైతులు నష్టాలతో కృంగిపోయారన్నారు. వారిని ఆదుకోవాలి ్సన ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తూ అధికారులను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా చేసి తమకు నచ్చిన వారికి పరిహారం అందించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ములుగు జిల్లా వ్యాప్తంగా నిజంగా నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా పరిహారం అందివ్వాల్సింది పోయి రెండో, మూడో దశల్లో వస్తాయని మభ్యపెడుతున్నారని అన్నారు. ములుగు జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల ఇంచార్జీ నవీన్, పాపయ్యపల్లె బూత్ అధ్యక్షుడు ధరంసోత్ ప్రేమ్, సింగరకుంటపల్లె బూత్ అధ్యక్షుడు జంబోజి బ్రహ్మాచారి, మండల ప్రధానకార్యదర్శి కాసర్ల సురేష్, గూడెం సంతోష్, మండల ఉపాధ్యక్షుడు ఎలకంటి రాజు, కవ్వాల శ్రీనివాస్, బోడ రాజేందర్, నవీన్, గూళ్ల వెంకటేశ్, జిట్టబోయిన వినయ్, కర్ణ అన్వేష్, గువ్వ సాంబయ్య, తంగళ్లపల్లి శ్రీధర్, అజ్మీర సోనా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

---

# ములుగు వార్త

## గ్రూపు-4 పరీక్షల సందర్భంగా ప్రత్యేక బస్సులు

**హన్మకొండ నుండి ములుగుకు**
**ఏటూరునాగారం నుండి ములుగుకు**
**ప్రతి పావు గంటకు ఒక ఆర్టిసీ బస్సు**
**ఆర్టీసీ వరంగల్-2 డిపో మేనేజర్ జి.సురేశ్**

**ములుగు, జూన్ 30, ప్రభాతవార్త :**
టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో జూలై 1వ తేదీన నిర్వహించే గ్రూపు-4 పరీక్షల సందర్భంగా అభ్యర్థుల సౌకర్యం కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు వరంగల్-2 డిపో మేనేజర్ జి. సురేష్ గురువారం తెలిపారు. పోటీ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు 1వ తేదీన ఉదయాన హన్మకొండ నుండి ములుగుకు వరకు అలాగే ఏటూరునాగారం నుండి ములుగు కు ఆర్టీసీ బస్సులు ప్రతి పావు గంటకు ఒకటి నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని పోటీ పరీక్ష రాసే అభ్యర్థులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## లక్ష్మీదేవిపేటలో బక్రీద్ పర్వదినం

**వెంకటాపూర్, జూన్ 30, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో బక్రీద్ పర్వదినం వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు మజీదు, ఖబ్రస్తాన్ వద్దకు వచ్చి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌మిన్సా రాష్ట్ర నాయకులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ముస్లిం సోదరులు సాదిక్, అల్లిమియా, అక్బర్, వాజిద్, నాజర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీపై అవిశ్వాసం

**ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన ఎంపీటీసీలు**

**ఏటూర్‌నాగారం, జూన్ 30, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అంతటి విజయ నాగరాజు పై శుక్రవారం మండల ఎంపిటీసీలు అవిశ్వాస తీర్మాణాన్ని ఆర్డీఓ రమాదేవికి వినతిపత్రం అందజేసినట్లు అసమ్మతి ఎంపిటీసీలు తెలిపారు.. గత నాలుగు సంవత్సరాలుగా ఎంపీపీ పధవిలో ఉన్న విజయ నాగరాజు మండల అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని ససమ్మతి , అసహనంతో మిగతా ఎంపిటీసీలు ఆర్డీఓను కలిసి మండల సమస్యలపై వివరించి అవిశ్వాసం వ్యక్తం చేసినట్లు సమాచారం. అనంతరం జెడ్పి సీఈఓ ప్రసూనారాణికి వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతిప్రతం అందజేసిన వారిలోవైఎస్ ఎంపీపీ తుమ్మ సంజీవ రెడ్డి, మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు కోట నర్సింహులు, ఎంపిటీసీలు పర్వతాల భరత్, అల్లి సుమలత శ్రీనివాస్, గుడ్ల శ్రీలత దేవేందర్, జాడి లక్ష్మీనారాయణలు ఉన్నారు.



---

# నిరుద్యోగ బృతి జాడలేదు..!

**57 ఏళ్ల పింఛన్ ఊసే లేదు!**

**ఊగిసలాటలో అర్హులు**

**పరకాల- ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆర్భాటంగా ఎన్నికల్లో వరాల జల్లు కురిపించారు. అందులో నిరుద్యోగ బృతి ప్రధానమైంది. ఎన్నికల్లో గెలిచాకా ఆ ఊసే ఎత్తకుండా ఆ హామీని జాడ లేకుండా చేశారు. దాంతో రెండు వేల క్రితం 57 ఏళ్లు నిండిన వారికి ఆసరా పెన్షన్ అని ప్రకటించడంతో అదైనా అందుతుందన్న ఆశతో అనేక మంది దాటిని నిరుద్యోగులు ఆ ఆసరా పింఛన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. రెండేళ్లు కావస్తున్న 57 ఏళ్ళు నిండిన అర్హులకు పింఛన్ మంజూరు చేయలేదు. తిరిగి 57 ఏళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో అప్పటికి 57 నిండిన వయస్సు వారు దరఖాస్తులు సమర్పించుకోవడానికి పోతే ఇంకా దానికి సంబంధించిన ఆదేశాలు తమకు రాలేదని తిరిగి పంపేశారు. కాగా రెండేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇప్పటి వరకు ఆసరా అతి గతి లేకుండా పోయింది. ఈ 57 ఏళ్లు నిండిన వారిలో చాలా మంది నిరుద్యోగులు ఉండటం గమనార్హం అటు నిరుద్యోగ బృతి, ఇటు ఆసరా పింఛన్ మంజూరు కాక ఊగిసలాటలో అర్హులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీ ఒకటి నిరుద్యోగులకు నెలకు రూ. 4వేలు ప్రకటించడం గమనార్హం దాంతో నైనా ప్రభుత్వంలో చలనం వస్తుందని కొంటే పెదవులకు నక్క ఆశపడ్డ చందంగా నిరుద్యోగులు కొట్టుమిట్లాడుతున్నారు. అయితే వాటిని కప్పి పుచ్చుకోవడానికి కుల బందు అనే నాటకానికి రాష్ట్ర ప్రభుత్వం తెరలేపిందని పలువురు విమర్శించడం గమనార్హం.

---

## విద్యను వ్యాపారంగా మారుస్తున్న డపోడిల్స్‌స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట, జూన్ 30, ప్రబాతవార్త**
విద్యను వ్యాపారంగా మారుస్తున్న డపోడిల్స్ స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ కేంద్రంలో డపోడిల్స్ స్కూల్ ముందు ధర్నా చేశారు. అనంతరం యార ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యంగా నర్సంపేట పట్టణంలో డపోడిల్స్ పాఠశాల అతి దారుణంగా విద్యను వ్యాపారంగా చేస్తూ ఆ పాఠశాల యజమాన్యం కేవలం లాభాల కోసం మాత్రమే ఆ పాఠశాల నడుపుతున్నటువంటి విధంగా కనిపిస్తా ఉంది. బుక్స్ యూనిఫామ్స్ ట్యూషన్ ఫీజుల పేర్లతో విచ్చలడివిగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల రక్తాన్ని తాగుతున్నటువంటి పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, నాయకులు పున్నాల తరుణ్, వంశీకృష్ణ, సాగర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఖానాపురం, జూన్ 30, ప్రభాతవార్త**
మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ చదలవాడ బాబురావు(83) గుండెపోటుతో మృతిచెందగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రార్థీవ దేహాన్ని సందర్శించి నివాళ్లర్పించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆయన కుమారుడు చదలవాడ బసవకుమార్‌ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, గోనుగుంట్ల పెద్దరావు, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు పూర్ణచందర్‌రావు, సొసైటి డైరెక్టర్ వేములపల్లి సునీత, తుంగబంధం రైతుబందు కన్వీనర్ వేజెల్లె కిషన్‌రావు, సోషల్‌మీడియా కన్వీనర్ దాసరి రమేష్, నాయకులు బోడ బాలరాజునాయక్, రెడ్డి నాగార్జునరెడ్డి, వేములపల్లి రామ్మోహన్‌రావు, మచ్చిక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# జనగర్జన సభకు తరలిరండి



కొడకండ్ల, జూన్ 30 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్‌నాయక్ మాట్లాడుతూ రేపు(ఆదివారం) ఖమ్మంలో జరిగే జనగర్జన సభకు మండలం నుంచి అధికసంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మాజీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ సభలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరుగుతుందన్నారు. జనగర్జన సభలో దాదాపు 35మంది రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని, మన నియోజకవర్గ ముద్దుబిడ్డ, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమంలో నూనెముంతల సోమనర్సయ్య, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య, మైనార్టీసెల్ అధ్యక్షులు కలీం, ఐత రాజు, వీరదాసు శ్రీనివాస్, దుదిమెట్ల యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ..



రఘునాథపల్లి, జూన్ 30 ప్రభాతవార్త : మానవ సేవే మాధవ సేవ అని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కూరెళ్ల ఉపేందర్ గుప్తా అన్నారు. 2022-23 లయన్ చివరిరోజు సందర్భంగా శుక్రవారం క్లబ్ అధ్యక్షుడు కూరెళ్ల ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో ఈసంవత్సరం చాలా రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా కూరెళ్ల ఉపేందర్ గుప్తా తన తల్లిదండ్రులైన కూరెళ్ల రంగయ్య వెంకటమ్మ జ్ఞాపకార్థం పార్థీవ దేహం భద్రపరుచు ఫ్రీజర్ బాక్స్‌ను లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లికి బహుకరించారు. మండల ప్రజలకు ఈ ఫ్రీజర్ బాక్స్‌ను అందుబాటులోకి తీసుకరావడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ జోన్ చైర్మన్ గండ్ర శ్రీకాంతన, లయన్స్‌క్లబ్ సీనియర్ శాంశెట్టి శంకరయ్య, శంకర్‌రెడ్డి, రాజేందర్, కూరెళ్ల వేదకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, రాజు, శ్రీనివాస్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

## కూరగాయల ధరలపై మార్కెట్లో కాంగ్రెస్ నాయకుల నిరసన

నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త ఏఐసిసి, పిసిసి తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆదేశానుసారం నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, బ్లాక్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, కౌన్సిలర్ అంజలీదేవి పెరిగిన కూరగాయల ధరలపై నర్సంపేట మార్కెట్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.



## రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



చిల్పూర్, జూన్ 30 ప్రభాతవార్త : మండలంలోని లింగంపల్లి గ్రామంలో మాతంగి రాజేశ్వరి మృతిచెందగా ఆమె పార్థీవదేహాన్ని ఎమ్మెల్యే రాజయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.15వేలు ఆర్థికసాయం అందించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. రాజేశ్వరికి ఇద్దరు కుమార్తెలు, ఇంతకుముందే భర్త కూడా మరణించాడని, తల్లిదండ్రులు ఇద్దరిని కోల్పోయిన ఆడబిడ్డలకు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేస్తానని, ప్రభుత్వ పరంగా అన్నివిధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ ఎదునూరి రవీందర్, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, ఎంపీటీసీ రవీందరన, మాజీ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు వెల్పుల గట్టయ్య, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, మెతె శ్రీను, రంగుహరీష్, మాలోతు రమేష్‌నాయకన, రచ్చ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్పోరేషన్ ద్వారా రూ.15వేలు ఆర్థికసాయం



కొడకండ్ల, జూన్ 30 ప్రభాతవార్త : మండలంలోని నర్సింగాపురం గ్రామానికిచెందిన కల్లుగీత కార్మికుడు సుధగాని యాదగిరి రోజువారి వృత్తిలో భాగంగా కల్లుగీస్తూ ప్రమాదవశాత్తు కొద్దిరోజుల క్రితం తాటిచెట్టుపైనుంచి పడి గాయాలపాలు కాగా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థికసాయం కింద రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ నుంచి వారి కుటుంబానికి రూ.15వేలు కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లెరవికుమార్‌గౌడ్ సహకారంతో ఆ కుటుంబానికి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు నూనెముంతల ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో చైర్మనన పల్లె రవికుమార్‌గౌడ్ ఆదేశాలతో బాధితుని ఇంటికి వెళ్లి యాదగిరి గౌడ్‌కు చెక్కు అందచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డి.శ్రీలత సోమయ్య, ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, రాష్ట్ర కల్లుగీత కార్మికసంఘం అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న, కమ్మగాని నాగన్న, రమేష్, బండి కొండయ్య, దూలం సతీష్, ఎలికట్టే సోమన్న, గ్రామ గౌడ సంఘం డైరెక్టర్లు ఎన్.సోమనర్సయ్యగౌడ్, కె.నాగయ్యగౌడ్, డి.సతీష్, ఎం.వీరస్వామి, గ్రామ కులపెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్యకు నాయీబ్రాహ్మణుల వినతి



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 30 ప్రభాతవార్త : డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కొలిపాక వేణు ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వేణు మాట్లాడుతూ కులవృత్తులపై లోనుకు దరఖాస్తు చేసుకున్న నాయీబ్రాహ్మణులందరికి లోను ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా 50సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని ఇండ్లులేని వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లలో అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జికింద ఏర్పాటు చేస్తున్న మార్కెట్ పరిధిలో తాము సెలూన్ షాపులు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని వినతిపత్రంలో విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఐలోని శంకర్, సతీష్, రాము, నరేష్, వెంకటేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు సకల సమస్యలకు పరిష్కారం



చిల్పూర్, జూన్ 30 ప్రభాతవార్త : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గ్రామానికిచెందిన నామోజు లలితకవి కుమారుడు అరవింద్ పేదరికంలో పుట్టి ఉన్నత చదువులు అభ్యసించేందుకు గాను విదేశాలకు వెళ్లుతున్నందున ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య అరవింద్‌ను శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనకోసం నిరంతరం కృషి, నిరీక్షణ, పట్టుదల, దృఢసంకల్పం ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదివితే జీవితంలో సాధించనిదంటూ ఏది లేదని తెలిపారు. అందుకు చక్కటి ఉదాహరణ మన అరవింద్ అని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ బొబ్బిలి వంశీ, పొలపెల్లి రంజిత్‌రెడ్డి, వెల్పుల గట్టయ్య, భూక్య రమేష్, నాయకులు, గ్రామ ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పదు

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 30 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న దారం వెంకటమ్మ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కె.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.ప్రవీణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పదని అన్నారు. విధి నిర్వహణలో ప్రతీ ఉద్యోగి వారి బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే ఆ జ్ఞాపకాలు ప్రతీ ఒక్కరి మదిలో నిలిచిపోతాయని తెలిపారు. అనంతరం వెంకటమ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వెంకటమ్మ పాఠశాలకు రూ.15వేల విలువైన మైక్‌సెటన్, డ్రమ్స్ విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామచంద్రం, ఉపాధ్యాయులు ఎన్.పద్మ, టి.నీలకంఠం, ఎస్.కుమారస్వామి, ఎ.రామ్‌గోపాల్‌రావు, వై.రమేష్, డి.శోభ, ఎమ్మార్పీలు జీవై.గిరి, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి జేసుమని, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 22 ఏళ్ల నిరీక్షణకు ఫలితం చేకూర్చిన ఎమ్మెల్యే

## -ఎన్ఆర్టీ, టిఆర్టీ కాలనీల్లో ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సుగుమం

## - వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ఏండ్ల నిరీక్షణకు ఫలితంగా ఏ పార్టీ నాయకులూ మా సమస్య లేర్చలేదని ఈ చెవితో విని.. ఆ చెవితో వదిలేశారని మా ఆవేదనను అర్ధం చేసుకొని మాకు ఎమ్మెల్యే నరేందర్ న్యాయం చేసిండు అని అజాంజాహీ మిల్ కార్మికులు సంబురాలు చేసింద్రు, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని లేబర్ కాలనీలో గల ఎన్ఆర్టీ, టీఆర్టీ కాలనీ వాసుల్లో ఆనందం వెల్లివిరిసింది. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రయత్నం ఫలించింది. ఎట్టకేలకు 22 ఏళ్ల కల సాకారమైందని కాలనీల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు ఎమ్మెల్యే మార్గం సుగమం చేశారు. దీంతో కాలనీవాసుల్లో సంతోషానికి అవుల్లేకుండాపోయియి. బాణాసంచాకాల్చి సంబురాల్లో మునిగారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌కు వచ్చి ఆయనకు శాలువా కప్పి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది 22 ఏళ్ల నిరీక్షణ ఫలించిందని గతంలో ఆజాంజాహి మిల్లు ఉన్నప్పుడు అందులో పనిచేసిన కార్మికుల కోసం ప్రస్తుతం 18వ డివిజన్‌లోని ఎన్ఆర్టీ, టిఆర్టీ కాలనీలో స్థలం కేటాయించారు. ఆజాంజాహీ మిల్లు మూతపడే సమయానికి కార్మికుల పేర ఆ భూమి రిజిస్ట్రేషన్ కాలేదు. వారికి కేటాయించిన భూమికి సంబంధించిన ఫైలు కమీషనర్ వద్దే ఉండిపోయింది. గత 22 ఏళ్లుగా ఆ కార్మికులు ఎంతో మంది ఎమ్మెల్యేలు, అధికారుల చుట్టు తిరిగినా వారికి న్యాయం జరగలేదు. తమ ఆశలు నెరవేరవని భావిస్తున్న తరుణంలో కాలనీవాసుల కలలకు ఎమ్మెల్యే నరేందర్ జీవం పోశారు. మా సమస్యను తన సమస్యగా భావించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం జీవో తీసుకువచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఈసమస్యను ఎమ్మెల్యే నేరుగా ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాల్సిందిగా అభ్యర్థించడంతో ఆయన ప్రయత్నం సఫలీకృతమైంది. ఈ సందర్భంగా ఎన్ఆర్టీ, టీఆర్టీ కాలనీ పెద్దలు, ప్రజలు స్థానిక కార్పొరేటర్, నాయకులు శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందంచి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి స్వీటు పంచి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రోటరీక్లబ్ ఆద్వర్యంలో బేంచీలు నోట్‌బుక్స్ అందజేత

**హసన్‌పర్తి జూన్30 ప్రభాతవార్త:**
హన్మకొండ జిల్లా రోటరీ క్లబ్ ఆద్వర్యంలో మండలకేంద్రం మడిపెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల విధ్యార్థులకు రోటరీక్లబ్ జిల్లా అధ్యక్షులు నరేశ్ అధ్యక్షతన జమైక్య దేశంలో స్థిరపడిన ధాత చారుభాస్కర్ రెడ్డి 45వేలు విలువగల బేంచీలు, అంచూరి విజయ్‌కుమార్ 6వేల విలువగల నోట్ బుక్స్ సమకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హసన్‌పర్తి మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ విజయ్ కుమార్ పాల్గొని వితరణ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



ఉండాలని అందుకు అధ్యాపకులు సమిష్టి కృషి అంకిత భావం విధ్యార్థుల పట్ల ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధ్యకు పెద్దపీట వేసిందని అందులో భాగంగానే మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పిస్తుందని తెలిపారు. త్వరలో గ్రామస్తులను ప్రత్యేక విధ్యాకమిటీతో భాగస్వాములను చేసి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహాకరించేలా ప్రణాలికలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగా రాజిరెడ్డి, ఈశ్వరిలు రోటరీక్లబ్ భాధ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. చారు ప్రభాకర్ రెడ్డి, రవింద్రనాత్, మాడాల సతీష్, కన్నారెడ్డి, గోలి రవికుమార్, మహిపాల్ రెడ్డి, సిధ్ధాపూర్ నరేశ్, మట్టిపల్లి ప్రబాకర్, శ్రీనివాస్ పాఠశాల విధ్యారుకథలు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలి

## ప్రధాని చేతుల మీదుగా అబివృద్ధి పనులకు శంఖుస్థాపన

## మోడీ పర్యటనతో జిల్లాలో మారనున్న రాజకీయ సమీకరనలు

## అధికార పార్టీ బిఆర్ఎస్‌కు ధీటుగా జిల్లా బిజెపి నిలుస్తుంది

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ జూన్30 ప్రభాతవార్త:**
దేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ పర్యటనతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయంగా సమీకరనలు మారనున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రావు పద్మ ఇతర సీనియర్ నాయకులతో కలిసి వరంగల్‌లోని ఆజాంజాహి మిల్ గ్రౌండ్‌లో సభా ప్రపాంగణాన్ని పరిశీలించారు. ఈ సంధర్బంగా కుసుమ సతీష్‌బాబు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల నరేంధ్ర మోడీ పరిపాలనలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశ స్థాయిలో గుర్తింపు తేచ్చాయని అన్నారు. బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కార్యోన్ముకులై పని చేయాలని అప్పుడే అధికార పార్టీ అరాచకాలను అడ్డుకోవచ్చని అన్నారు. దేశ యువత ఉధ్యోగులు మేధావులు బిజెపిని కోరుకుంటున్నారని దేశ భద్రత కోరుకునే వారు బిజెపికి మద్దతు ఇస్తున్నారని అన్నారు. బిజెపిని మతతత్వ పార్టీగా ప్రతిపక్షాలు కమ్యూనిస్టు తోక పార్టీలు కావాలనే దురుద్దేశంతోనే విష ప్రచారం చేస్తున్నాయని అందుకు బిన్నంగా ఈ రోజు కులాలకు మతాలకు అతీతంగా బిజెపికి మద్దతు ఇస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలు నరేంద్రమోడీ పాలనుకు బ్రహ్మరధం పడుతున్నారని అది ఓర్వలేక బిజెపిపై విషప్రచారం చేస్తున్నారని అది నమ్మే పరిస్థితిలో దేశ ప్రజలు లేరని అన్నారు. వీధి వ్యాపార రుణాలను, ప్రధాన మంత్రి కిసాన్ యోజన, ఫసల్ భీమా, కిసాన్ క్రెడిట్ కార్డ్, నారీ నారాయణీ మహిళ సాదికారిత, ప్రదాన మంత్రి



ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, స్టాండ్ ఆఫ్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, కరోన టీకా డోస్ ఇలా ప్రతి పథకం ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్నేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రధీప్ రావు, రత్నం సతీష్ షా, వరంగల్ జిల్లా ప్రదాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యాక్షులు కనుకుంట్ల రంజిత్, ఐటి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్ వరంగల్ తూర్పు నాయకులు వన్నాల వెంకటరమణ, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## తొలిదశ అక్రమ లేఅవుట్లు, నిర్మాణాలు గుర్తించండి

## - నగర మేయర్ గుండు సుధారాణి

## - టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ వమానగరంలో తొలిదశలో జరుగుతున్న అక్రమ లేఅవుట్‌లు నిర్మాణాలను గుర్తించాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టే అక్రమణలను అక్రమ నిర్మాణాలను, అక్రమ లే-అవుట్‌లకు ఆదిలోనే గుర్తించి అరికట్టాలని ఇందుకోసం క్షేత్ర స్థాయిలో చైన్మెన్‌లు అట్టి సమాచారాన్ని అధికారులకు అందజేసి అరికట్టేలా చూడాలని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత భవన అనుమతులను సులభతరం చేయడానికి ప్రభుత్వం టీఎస్- బిపాస్ అప్లికేషన్‌ను తీసుకురావడం జరిగిందని నిబంధనలకు లోబడి దృవ పపత్రాలు సమర్పిస్తే క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిశీలన జరిపి అనుమతులు మంజూరు చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటి కమీషనర్లు జోనా, శ్రీనివాస్‌రెడ్డి, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, ఏసీపీ ఖలీల్, టీపివోలు సుష్మ, బషీర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూఫ్ ఫోర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ట్రైనీ ఊపిఎస్ అంకిత్ శెంక్వార్

**ఎల్కతుర్తి జూన్30 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న గ్రూఫ్ ఫోర్ పరీక్షలకు మండలంలో ఏర్పాట్లు పూర్తి చేశామని ట్రైనీ ఐపిఎస్ అంకిత్ శెంక్వార్ స్థానికి ఎస్సై జె.పరమేశ్‌లు తెలిపారు. శుక్రవారం



ప్రెస్‌మీట్‌లొ మాట్లాడుతూ గ్రూఫ్ ఫోర్ పరీక్షలకు హజరయ్యే విధ్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి రావాలని అన్నారు. 10గంటల నుండి 12:30వరకు మొదటి సెమిస్టర్, 12:30నుండి 5గంటల వరకు రెండవ సెమిస్టర్ ఉంటుందని తెలిపారు. మండలంలోని మాడల్ స్కూల్, కార్మెల్ స్కూల్, టిఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్ మూడు పాఠశాలల్లో పరీక్షలు జరగ నున్నాయని పరీక్షలు పూర్తి అయ్యేవరకు ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఎలక్ట్రానిక్ పరికారాలు, వాచ్‌లు, మోబైల్స్ అనుమతి లేవని హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డు అవసరమయ్యే వస్తువులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఎలాంటి క్రమినల్ ఆక్టివిటీస్‌కు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు కేసులు ఉంటాయని అభ్యర్ధులు గమనించాలని హెచ్చరించారు.

## ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎయిర్‌టెల్ బ్యాంక్

**వరంగల్ జూన్30 ప్రభాతవార్త:**
హన్మకొండ జిల్లా కరుణాపురం గ్రామానికి చెందిన పసునూరి పూర్ణచందర్(36) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. గతంలో ఈ యువకుడు ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్‌లో ప్రమాద భీమా పథకం కేవలం 699 చెల్లించి పాలసి తీసుకున్నాడు. ప్రమాదావాశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మరణించగా ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ సిబ్బంది మృతుని కుటుంబానికి రావాల్సిన 10 లక్షల రూపాయల ప్రమాధ భీమా చెక్కును అతని భార్య పసునూరి అనూషకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ ఛీఫ్ మెనేజర్ గూడూరు విజేందర్, శంకర్, లిక్కి, నర్సింగారావు, కష్టమర్ ఆఫీసర్ కుమారప్వామి తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు ఐక్యంగా ఉండి రాజకీయ శక్తిగా ఎదగాలి

- జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో మండల యాదవ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం ఘనంగా జరిగింది. మొదటగా యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రమాణ స్వీకారాన్ని ప్రారంభించారు. ఈ మేరకు నూతనంగ ఆఎన్నికైనయాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులు మోతె మహేష్ యాదవ్, దొంతుల చంద్రం యాదవ్, క్యాషియర్ గోగు శ్రీనివాస్ యాదవ్‌తో పాటు మిగతా కార్యవర్గానికి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా యాదవ సంఘం నేతలు మాట్లాడుతూ యాదవులందరూ ఐక్యంగా ఉండి రాజకీయ శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. యాదవ సంఘం అభివృద్ధికి కృషిచేస్తూ, కుల సంఘాన్ని బలోపేతం చేయాలని నూతన కమిటీకి సూచించారు. రాబోయే ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని వెల్లడించారు. యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బండ నర్సయ్య యాదవ్, జక్కుల నాగరాజు యాదవ్, జిలాల యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు



జగ్గాని మల్లేశం యాదవ్, జిలాల ప్రధాన కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి కేశవేణి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు గొట్ల ఐలయ్య యాదవ్, బొబ్బల మల్లేశం యాదవ్, ఎలుక వెంకన్న యాదవ్, మధు, జడల శ్రీనివాస్ యాదవ్, చెన్నవేణి తిరుపతి యాదవ్, రాములు యాదవ్, గోద యాదగిరి యాదవ్, జిల్లా మండల యాదవ సంఘం నేతలు తదితరులు ఉన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల

వేములవాడ, ప్రభాతవార్త :

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో ఇల్లులేని వారందరికి వెంటనే ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షలు అందించాలని జులై 3న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని, నిరుపేదలు ధర్నాలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం ఇల్లులేని నిరుపేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ రెండోసారి అధికారం అనుభవించి పూర్తి కావస్తున్న కూడా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇస్తానన్న హామీ పూర్తి చేయకపోవడం చూస్తుంటే పేదల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో




అర్థమవుతుందన్నారు. పది సంవత్సరాల నుండి ఇల్లు ఇవ్వకపోతే ఇంకెప్పుడు ఇస్తారన్నారు. పేదవాడు ఇంటికోరకు ఎన్ని సంవత్సరాలు ఎదురు చూడాలో ఎమ్మెల్యే రమేష్‌బాబు తెలపాలన్నారు. 2014 ఎన్నికల సమయంలో ఇల్లులేని నిరుపేదలందరికీ ఖచ్చితంగా డబుల్ బెడ్‌రూం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు వేములవాడలో ఎవరికి కూడా డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంతో పాటు ఇంటిని నిర్మించుకోవడానికి మూడు లక్షలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు మనీషా, జ్యోతి, వనజ పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకుడు సాయిచంద్ మృతిపట్ల సంతాపం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ నృత్యకళానికేతన్ సేవా సంస్థ మరియు జిల్లా సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సభ్యులు, కళాకారులు డాక్టర్ సినారె కళామందిరంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమగాయకుడు వేద సాయిచంద్ మృతి తెలంగాణ రాష్ట్రానికి కళాకారులకు తీరని లోటన్నారు. భౌతికంగా వారు మననుండి దూరమైన పాట రూపంలో తెలంగాణ ప్రజల గుండెల్లో వారి రూపం ఎప్పుడూ పదిలమేనన్నారు. ఈ కార్యక్రమంలో అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు సోమినేని బాలు, సమాఖ్య బోయినపల్లి మండల అధ్యక్షులు మొగిలోజి లక్ష్మీరాజం, సేవా సంస్థ ప్రెస్ మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య, సమాఖ్య సభ్యులు సామల ప్రతాప్, పొత్తూరి భాను ప్రతాప్, మేక నరేష్, యం.మల్లేషయ, రాజేందర్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శుభోదయం పాఠశాలలో మెన్స్ డే కార్యక్రమం నిర్వహణ




తంగళపల్లి, ప్రభాతవార్త

తంగళపల్లి మండల కేంద్రంలోని శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం మెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వర్షం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. వర్షంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రావు, ఇంచార్జి లావణ్య, పద్మశ్రీ వాణి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారుల ఇబ్బందులు

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఖాతాదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకులో ఖాతాదారులు కూర్చోడానికి కుర్చీలు కూడా ఉండవని అలాగే బ్యాంకులో డబ్బులు తీయడానికి లేదా వేయడానికి వచ్చిన ఖాతాదారులు గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చందుర్తి, రుద్రంగి మానాల ప్రజలకు ఇదొక్కటే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కావడంతో నిత్యం ఎంతో మంది డబ్బులు తీయడానికి వేయడానికి రావడంతో ఇబ్బందిపడుతున్నామన్నారు. బ్యాంకు సమయపాలనకు సంబంధించిన బోర్డులు కూడా లేవని అన్నారు. సమయం ప్రకారం బ్యాంకును మూసివేయకుండా ఇష్టానుసారంగా మూసివేస్తున్నారన్నారు. అలాగే బ్యాంకు వద్ద వాహనాలు నిలపడానికి పార్కింగ్ స్థలం కూడా లేదన్నారు. ఖాతాదారులు ఇబ్బందిని గుర్తించి బ్యాంకును వేరేచోటుకు మార్చాలని కోరారు. లేదా బ్యాంకులో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఖాతాదారులు కోరుతున్నారు.



# ఐసెట్ ఫలితాల్లో 7వ ర్యాంకు సాధించిన వేములవాడ విద్యార్థి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడకు చెందిన ఆయాచితుల నితిష్ కుమార్ ఐసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఏడవ ర్యాంకు సాధించాడు. గురువారం ప్రకటించిన ఐసెట్ రిజల్ట్స్‌లో రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన నితీష్ కుమార్‌ను పట్టణానికి చెందిన ప్రముఖులు, జర్నలిస్టులు, కళాశాల యాజమాన్యం, సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఆత్మీయ సత్కారం చేశారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

వేములవాడ, ప్రభాతవార్త :



టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడు కోనరావుపేట మండలం మానాల గ్రామానికి చెందిన గ్రామ సుంకరిగా పోలీసులు గుర్తించారు. పట్టణ సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన చైర్‌పర్సన్ మాధవి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

ఉద్యోగరీత్యా పదవీ బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులు చందనం భూమయ్య, జనార్ధన్, నయీమ్, రవీందర్, అంజయ్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అభినందించి సన్మానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడారు. ఉద్యోగరీత్యా వీరు చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మురళీకృష్ణ, కౌన్సిలర్ సంతోష్‌బాబు, సెస్ మాజీ డైరెక్టర్ రాజు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# హరితహారం అద్భుతమైన పథకం

- చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్

గంగాధర ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యులు ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్ పిలుపు మేరకు గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామంలో తన ఇంటి ఆవరణలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్‌రావు, ప్రేమ్‌సాగర్‌రావు, సురేందర్ రెడ్డి లతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రారంభించిన అద్భుతమైన పథకం హరితహారం కార్యక్రమంతో తెలంగాణ వ్యాప్తంగా పచ్చని వాతావరణం ఏర్పడిందని అన్నారు. అలాగే దీనికి కొనసాగింపుగా రాజ్యసభ సభ్యులు ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమంతో మన రాష్ట్రమే కాకుండా దేశ విదేశాలలో కూడా ఈ గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో మొక్కలు నాటుతున్నారని ఇంత గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, బోయినిపల్లి మండలం ఎంపిపి పర్లపల్లి వేణుగోపాల్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు కత్తెరపాక కొండయ్య, వైస్ ఎంపిపి నాగయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ సత్యనారాయణ, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, రైతు బందు సమితి మండల అద్యక్షులు లచ్చిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు మార్కెట్ కమిటి డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ జన్మదినం సందర్భంగా జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్, చొప్పదండి 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు కరీంనగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్దుల అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అనాథాలను అక్కున చేర్చుకుని నియోజక వర్గ అభివృద్దిని నిరంతరం కాంక్షిస్తూ, ప్రజాదైనందిక జీవితంలో ఘనదైన ముద్ర వేసుకుని మానవత మూర్తిగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ గొప్ప విలువలు కలిగిన ప్రజా నాయకుడిగా ఎన్నో సేవలు చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అని అన్నారు. వారు ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోని, ఉన్నత పదవులు అదిరోహించాలని మరెన్నో సేవలు చేయాలని కోరుకుంటూ వృద్దుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నాడి సుధాకర్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కొక్కుల శ్రీనివాస్, వడ్లూరి వెంకటస్వామి, వడ్లూరి శ్రీనివాస్, వడ్లూరి శోభన్‌బాబు, బాలవద్ది అజయ్, రమేష్, హరికృష్ణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అకాడమిక్ బ్లాక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని కస్తూరిబా విద్యాలయంలో అకాడమిక్ బ్లాక్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కళలు సాకారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రావు, ఎంఇఒ వేనుకుమార్, సర్పంచ్ రెండ్ల జమున, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



రామడుగు ప్రభాతవార్త:

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జన్మ దిన వేడుకలను మండల కేంద్రం లోని గోపాల్ రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ రవీందర్ రెడ్డి, తౌటు మురళి, పద్మశాలి సంఘం మండల అద్యక్షులు కొక్కుల శ్రీనివాస్, ఏల్కపల్లి లచ్చయ్య, మండల బిఆర్ఎస్ ఉపాధ్యాక్షులు పేసరి రాజమౌళి, మండల మైనార్టీ అద్యక్షులు మోయిస్ చిటాల అంజి, కలిగేటి మునిందర్, ఏడవెల్లి సాగర్, నాగి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలు



గంగాధర ప్రభాతవార్త:

చొప్పదండి మండల శాసన సభ్యులు సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని న్యాలకొండన్నపల్లి, కస్తూరిబా గాంధీ, ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల మద్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదివి ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు మేచినేని నవీన్‌రావు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని కొలిమికుంట గ్రామంలో అభివృద్ది ప్రదాతజన హృదయ నేత ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జన్మదిన వేడుకలను సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ అద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు మల్యాల మహేందర్, మాజీ సర్పంచ్‌లు నేరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనుకయ్య, నాయకులు ఆకుల సురేష్, పోగుల రమేష్, చొక్కల్ల అశాలు, ఎగోలపు రాజు, చొక్కల్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఠాణా దివస్

- చందుర్తి సిఐ కిరణ్ కుమార్



చందుర్తి, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మొబైల్ ఠాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి సిఐ కిరణ్ కుమార్ అన్నారు. చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో శుక్రవారం మొబైల్ ఠాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 8 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యల కోసం వచ్చిన ఫిర్యాదులను డాక్యుమెంట్లను చూసి పరిష్కరిస్తామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్ఐ రమేష్, సర్పంచి కమలాకర్‌రావు గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామ పంచాయితి నందు రెవెన్యూ శాఖ వారి ఆద్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అథితిగా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం పౌరహక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం షెడ్యూల్ కులాలు, జాతుల చట్టాలు, పౌర హక్కులపై పరిరక్షణ చట్టంపై వివిధ వర్గాల్లో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని దీనివలన అందరిలో అవగాహన కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండే విధంగా మంచి సమాజాన్ని నెలకొల్పడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రిపాల్ సింగ్, పోలీస్‌శాఖ వారు, గ్రామ కార్యదర్శి అక్షిత, విఒ కవిత, వార్డు సభ్యులు, దళిత సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఒడెల, ప్రభాత వార్త:



పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయండని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. ఓదెల మండల కేంద్రంలో విలేకర్ల సమావేశాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఏర్పాటు చేసి మాట్లాడుతూ.... ఆగస్టు 20న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు యొక్క వాల్ పోస్టర్ ను జూలై 8న శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మధ్యాహ్నం 1 గంటలకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కలదని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ వస్తున్నారని తెలిపారు. కావున జిల్లాలోని ఉద్యమకారుల ఫోరం సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, కేశవ రెడ్డి, కుమార్, మల్లేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, జూన్30,ప్రభాతవార్త**
సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం సింగరేణి గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అప్పం కిషన్ మాట్లాడుతూ సింగరేణి కంపనీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. పాలక ప్రభుత్వాలు గని కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మెడికల్ అన్‌ఫిట్ దందాపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ప్రాంతంలో సింగరేణి ఆధారిత పరిశ్రమలు




ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ చేశారు. సింగరేణిలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం రాజకీయ జోక్యం పెరిగిందని, పైరవీలు పెరిగాయని, కార్మికుల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారని అన్నారు. సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను రద్దు చేయాలని, కార్మికులకు సొంతింటి కలను నెరవేర్చాలని, మారు పేరుతో పనిచేస్తున్న కార్మికుల పేరు మార్పిడి చేయాలని, సింగరేణి కార్మికుల కుటుంబాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదయ్య, అబ్బాస్, కుమార్, నరేష్, శేఖర్, సుదర్శన్, రమేష్, రాజ్‌కుమార్, బద్రీనాథ్, సుధాకర్, బీష్మాచారి, ప్రభాకర్, అరవింద్, శ్రీధర్, సంపత్, సాయి, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేకేఎంఎస్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎంఎల్ఏ గండ్ర



**భూపాలపల్లి, జూన్30, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం కుసుమ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో కేకేఎంఎస్ ప్రసాద్ ఆసుపత్రిని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ కుసుమ శ్యాంప్రసాద్ దంపతులు పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఎంఎల్ఏ ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ తోటం ప్రధాన్, డాక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ప్రముఖ వ్యాపారవేత్త తోటం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జూన్ 30, ప్రభాతవార్త**
పరకాల దామెర చెరువు వద్ద రూ.3.60 కోట్లతో జరుగుతున్న మినీ ట్యాంక్ బండ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ఆహ్లాదకర వాతావరణ పరిస్థితులు కల్పించాలని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆ పనులను ఎమ్మెల్యే చేయాలని అన్నారు. పరకాల పట్టణంలో రూ.8.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ దామెర చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని మరింత ప్రజలు ఆహ్లాదకరంగా ఉండటానికి చెరువులోని చెట్లను తొలగించాలని అధికారులు ఆదేశించారు. అవసరమైన స్పీడ్ బోటింగ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికంగా ఉన్న పెద్దమ్మ తల్లి సమీపంలో గౌడ సంఘ నాయకుల అభిప్రాయం మేరకు సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. విగ్రహ ఏర్పాటుకు ప్రతిపాదన తయారు చేసి త్వరలోనే పనులు చేపట్టాలని అధికారులకు చేపట్టారు. పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి కళ్ల కనబడని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు సరైన రీతిలో బుద్ది చెప్పారన్నారు. ప్రతిపక్ష నాయకులు చిల్లర అసత్య మాటలు మానుకొని చేస్తున్న అభివృద్ధికి తోడ్పాటు అందించాలని లేకపోతే అసత్య మాటలు మానుకోవాలని హెచ్చరించారు. పరకాల నియోజకవర్గంలోని దాదాపు అన్ని గ్రామాలలో వీధులలో రోడ్ల పనులు పూర్తి అయ్యాయని మిగతవి కూడా త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ చొరవతో నియోజకవర్గంలో గ్రామాలకు మండలాలకు అనుసంధానంగా ఉండే రహదారులకు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. త్వరలోనే శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రహదారులు పూర్తి అయితే ప్రజలకు రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ప్రజల సహకారంతో నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా మున్సిపల్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషంజన్‌స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, దళితబంధు కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ, కౌన్సిలర్లు, ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ పిఎంపీలకు శిక్షణ తరగతులు నిర్వహించాలి

### -ప్రథమ జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు కత్తి సంపత్

**మల్హర్‌రావు, జూన్ 30, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇవ్వాలని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శుల జిల్లా కార్యవర్గం మొట్ట మొదటి సమావేశాన్ని ములుగు జిల్లా మేడారంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం 2014మేనిఫేస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో అనేక ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలను ప్రభుత్వం గుర్తించి శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎంతో మందికి వైద్య సేవలు అందజేసి సుమారు యాభై



మంది ఆర్ఎంపి పిఎంపీలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్ఎంపి పిఎంపిల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, కోశాధికారి దౌరు రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమార స్వామి, మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా జాయింట్ సెక్రటరీ ముడితనపల్లి ప్రభాకర్, సీనియర్ వైద్యులు జంబోజు రవిందర్, మోరే సతీష్, దొడ్డ అశోక్, ఆయూబ్ ఖాన్, రమేష్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న చారి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ చదరంగంలో కదలనున్న పావులు!

### ఆశావాహులకు నిరాశే!
### అభ్యర్థులు తారుమారే!
### ఇది పరకాల సెగ్మెంట్ దృశ్యం!

**పరకాల- ప్రభాతవార్త:**
పరకాల అసెంబ్లీ స్థానం అన్ని రాజకీయ పార్టీలకు సవాల్‌గా మారింది. పరకాల సెగ్మెంట్‌పై ప్రధాన పార్టీలు కైవసం చేసుకోవడానికి తహతహలాడుతున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న పరకాల టిడిపి ఆవిర్భావం నుంచి ఇతర పార్టీల ఆధీనంలోకి వెళ్లిపోయింది. బిజెపి అభ్యర్థి రెండు పర్యాయాలు, సిపిఐ అభ్యర్థి ఒకసారి పరకాల సెగ్మెంట్‌లో రాజ్యమేలారు. టిఆర్ఎస్ హయాంలోనూ టిడిపి నుంచి గెలిచిన అభ్యర్థి ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలుగా అధికారంలో కొనసాతుండటం గమనార్హం. అయితే ఈసారి ప్రధాన పార్టీలన్నీ పరకాల స్థానాన్ని కైవసం చేసుకోవడానికి లక్ష్యంగా గురిపెట్టారు. అందుకోసం ప్రజలకు చెరువుగా ఉంటూ అభిమాన పాత్రులైన అభ్యర్థిని బరిలో అందించడానికి యోచిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్ అభ్యర్థిని గద్దె దించడానికి తమదైన రీతిలో సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు బిఆర్ఎస్ అధినేత ప్రైవేటుగా చేయించిన సర్వేలో ప్రజల నాడీని పసిగట్టినట్లు తెలుస్తోంది. ప్రజల్లో వ్యతిరేకత, పార్టీలోనే వర్గాలున్న వారికి టికెట్ ఇచ్చే ఛాన్స్ లేదని సందిగ్ద పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు సమాచారం. అలాగే బిజెపి, కాంగ్రెస్ పార్టీలో కూడా ప్రజల్లో గుర్తింపు, పలుకుబడి ఉన్న అభ్యర్థులను బరిలో నిలిపే




యోజనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పరకాల రాజకీయ చదరంగంలో పావులు కదిలే పరిస్థితులు సంక్రమించనున్నాయనేది స్పష్టమవుతుంది. ఆశావాహులైన అభ్యర్థులకు నిరాశే మిగిలే పరిస్థితులు ఉత్పన్నం కానున్నాయనేది స్పష్టమవుతుంది. కాగా అభ్యర్థుల ఎంపిక నాటికి పరకాల సెగ్మెంట్ దృశ్యం తారుమారు కానుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పొంగులేటిని కలసిన మానుకోట కాంగ్రెస్ నేతలు

*మహబూబాబాద్, జూన్30, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు భూక్య మురళీనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ నుండి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి జులై2న శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం పెరుకపోయిన అవినీతి పాలనను అంతమొందించేందుకు నాయకులందరు కలసి రావాలని కోరారు. శ్రీనివాస్‌రెడ్డి రాకతో ఖమ్మం జిల్లాలో పార్టీ మరింత బలపడనుందని ధీమా వ్యక్తం చేశారు.



అనుచరుల కోరక మేరకు కాంగ్రెస్‌లోకి వస్తున్నట్లు తెలిపారు. సొంత ప్రయోజనాల కోసమైతే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వైపు వెళ్లేవాడినని కాని నన్ను నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. 2వ తారీఖు నుండి బిఆర్ఎస్ పార్టీ పతనం మొదలవుతుందని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు గిఫ్ట్‌గా ఈ విజయాన్ని ఇవ్వడమే మన లక్ష్యం అన్నారు. కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, సిఎం కేసీఆర్ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అయితే ప్రజలకు సరైన న్యాయం చేస్తాదనే నమ్మకంతో తిరిగి కాంగ్రెస్‌లోకి వస్తున్నట్లు పెర్కొన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంతోపాటు ఇతర జిల్లాల్లో పార్టీ గెలుపు కోసం తనవంతు కృషిచేసి తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు పోతురాజు, కోడి శ్రీను, నాయకులు భూక్య రవికుమార్, చెలమల నారాయణ, జమిల్‌పాషా, భాస్కర్, సాయి, సురేష్, దిలీప్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అక్రమ అరెస్టులను అరికట్టాలి

*మరిపెడ, జూన్30, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి,పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం మహబూబాబాద్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో బిజెపి, ఎస్ఎఫ్ఐ, కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని అరికట్టాలని ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని బిజెపి జిల్లా నాయకులు భూక్య కాంతమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు వీరబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానుకోట జిల్లాలో గిరిజన యూనివర్సిటి ఏర్పాటు చేసి బయ్యారం ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. గురుకులాలకు సొంతభవనాలు ఏర్పాటు చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కొత్త మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటుచేసి అన్ని మండలాల్లో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. లెక్చరర్ పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి వారిని మోసం చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఇలాంటి అంశాలపై ప్రశ్నిస్తామేమో అని ముందస్తుగా రాత్రి 12గంటలకు అరెస్ట్ చేయడం నిరంకుశ పాలనకు అద్దం పడుతుందన్నారు. వారివెంట లింగాల వీరభద్రం తదితరులు ఉన్నారు.

## వంద స్థానాలు గెల్చుకోవాలి:కెటిఆర్



*మరిపెడ, జూన్30, ప్రభాతవార్త*

త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వందస్థానాలను గెల్చుకొని సత్తాచాటాలని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి కె.తారక రామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో పురుషోత్తమాయగూడెంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి స్వగృహంలో తేనేటి విందులో పాల్గొన్నారు. దేశంలో మొత్తం 28రాష్ట్రాలు తెలంగాణవైపు ఆసక్తిగా చూస్తున్నాయన్నారు. పోడు రైతులకు పోడు పట్టాలు ఇచ్చి రైతుల కష్టాలను కడతేర్చిన ఏకైక నాయకుడు సిఎం కేసీఆర్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడి నినాదాలు, ఉపన్యాసాలు చెప్పడమే తప్పా అభివృద్ధి చేతకాదని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కోసం 24వేల కోట్లు కేంద్రాన్ని అడుగగా 24పైసలు కూడా కేంద్రం ఇవ్వలేద న్నారు. కెటిఆర్ వెంట మంత్రులు సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపి కవిత, స్థానిక సర్పంచ్ నూకల అభినవ్‌రెడ్డి, నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, గంధసిరి అంబరీష తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సాంప్రదాయబద్ధంగా పన్నిభవాని వేడుకలు



*మరిపెడ, జూన్30, ప్రభాతవార్త*

మండలంలోని దంట్లకుంట తండ గ్రామపంచాయతీ పరిధిలో గిరిజనుల ఆరాధ్యదైవం అయిన పన్నిభవాని(పన్నిదాది) అమ్మవారి ఆలయంలో గిరిజనులు ప్రత్యేక పూజలు చేశారు. గిరిజన మహిళలు జలబిందెలతో గ్రామ పురవీదుల్లో ఊరేగింపుగా పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అక్కడ అమ్మవారికి జలాభిషేకం చేసి పసుపు,కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా పాడిపంటలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని వేడుకున్నారు. నేడు గ్రామంలోని బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాన్ని స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై బొడ్రాయి వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు భరత్‌కుమార్, స్థానికులు భూక్య వెంకన్న, బానోత్ పాండు, గిరిజన మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## జనగర్జన సభను విజయవంతం చేయాలి



*కురవి, జూన్30, ప్రభాతవార్త*

ఖమ్మంలోని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జులై 2న జరిగే తెలంగాణ జనగర్జనను విజయవంతం చేయాలని కురవి పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ జాటోత్ రాంచంద్రునాయక్‌ల ఆదేశాల మేరకు కురవి నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ మండల అధ్యక్షుడు చిన్నం గణేష్, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, స్కూల్ ఛైర్మన్ లక్ష్మయ్య, తులస్య, ఆనందం, బాలాజీనాయక్, దైద వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత పోస్టాఫీస్‌లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు



*కురవి, జూన్30, ప్రభాతవార్త*

మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో తపాలాశాఖ కార్యాలయంలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు శాఖ ఎఎస్‌పి ఎల్.సైదానాయక్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆధార్ శిబిరంలో పెరు, చిరునామా, పుట్టినతేది, లింగం, చరవాణి నెంబర్, ఫొటోమార్పిడి, నూతన ఆధార్‌కార్డు తదితర సేవలు పొందవచ్చన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసం అనిల్, పరమేశ్వర్, డిఎస్ కిషన్, యాకుబ్, వినోద్‌కుమార్, సుధాకర్, ప్రశాంత్, తపాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

*గార్ల, జూన్30 ప్రభాతవార్త:*

మండలంలో నిర్మించతలపెట్టిన సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణపనులలో భూములను కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఎంపిపికి సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఐటి పురపాలక శాఖమంత్రి కెటిఆర్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలను అందించడానికి వెళ్ళిన సిపిఎం, రైతుసంఘాల, పలుసంఘాల నాయకులను అరెస్ట్‌చేసి నిర్బంధించడం అప్రజాస్వామిక చర్య అన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి



*మహబూబాబాద్, జూన్30, ప్రభాతవార్త*

జిల్లాకు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కె.తారక రామారావు వస్తున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వాన్ని అక్రమంగా అరెస్ట్‌చేయడం అప్రజాస్వామికమని దీనిని తీవంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ సింహాద్రి అన్నారు. శుక్రవారంమాట్లాడుతూ. రాష్ట్రంలో విద్యారంగ సమస్య లు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైం దన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గురుకులాలకు సొంత భవనాలు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీచేయాలన్నారు. అరెస్ట్‌చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, సురేష్, సీతారాం, చరణ్, నగేష్, అరుణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆర్ ఐ నర్సయ్యకు డిఎస్పిగా పదోన్నతి



*మహబూబాబాద్, జూన్30, ప్రభాతవార్త*

ఆర్.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎన్.నర్సయ్య ఎ.ఆర్ డిఎస్పిగా పదోన్నతి పొందడంతో శుక్రవారం జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2007బ్యాచ్‌లో ఆర్.ఎస్.ఐగా విధుల్లో చేరి కొత్తగూడెం, ఖమ్మంలో విధులు నిర్వహించారు. 2016లో ఆర్.ఐగా పదోన్నతి పొంది వరంగల్ రూరల్, మహబూబాబాద్‌జిల్లాలో నిర్వహించారు. ఇప్పుడు డిఎస్పిగా పదోన్నతిపొంది ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో డిఎస్పిగా విధులు

# పట్టపగలే దొంగతనం.. రూ.78వేల నగదు ఎత్తుకెళ్ళిన వైనం

**నెల్లికుదురు, జూన్ 30, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో దొంగతనాలు రాత్రి,పగలు అనే తారతమ్యం లేకుండా జరుగుతున్నాయి. ఇటీవల ఒకరిద్దరి ఇండ్లలో పట్టపగలే దొంగతనాలు జరిగిన విషయం మరువకముందే, శుక్రవారం మండల కేంద్రంలో పట్టపగలే మరో దొంగతనం జరుగడంతో మండల కేంద్ర వాసులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి బాధితుడు చెందిన సలుగు వెంకన్న మాట్లాడుతూ...తాను ఉదయం అస్వస్థతకై వరంగల్‌కు ఇంటికి తాళం వేసి బార్య సుజాతతో సహవెళ్ళి, తిరిగి 3గంటల వరకే ఇంటికి చెరుకున్నామని, దాదాపు ఉదయం 9 నుండి 3గంటల వరకు మాత్రమే ఇంటిలో లేమన్నారు. ఈ క్రమంలో ఇంటిలోకి దొంగలు చొరబడి బీరువాలో ఉన్న రూ.78వేల నగదును మాత్రమే తీసుకుని,పక్కనే అభరణాలు ఉన్నప్పటికి ఏమి ముట్టుకోలేదన్నారు. ఈ దొంగలు కేవలం ఇంటి తాళాన్ని మాత్రమే పగులగొట్టి, బీరువా తాళాలు తీసి,తిరిగి సంబందిత తాళం చెవులను మేము దాచినచోటనే దాచి వెళ్ళడంపై అనుమానం ఉందన్నారు. ఈ క్రమంలో అనుమానం ఉన్న వ్యక్తులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో రక్షకభట నిలయం ఉండగా రాత్రి,పగలు తేడా లేకుండా దొంగతనాలు జరుగడంపై మండల కేంద్ర ప్రజలు పోలీసుల పనితీరును ప్రశ్నిస్తున్నారు ? ఇప్పటికైన పోలీసులు స్పందించి సిసి కెమరాలు పనితీరును పర్యవేక్షిస్తూ,దొంగల బెడదనుండి రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వికలాంగుల సంక్షేమానికి కేసీఆర్ కృషి

**ఇనుగుర్తి,జూన్ 30, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ముందుకు పోతున్నాడని మహబూబ్ జిల్లా ససంక్షేమసంఘం అధ్యక్షులు దేవులపల్లి సునీల్ అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ వికలాంగుల చేస్తున్న సంక్షేమంలో బాగంగా నెలనెల రూ.4016 ఇస్తున్నారన్నారు. ఈ క్రమంలో తాను ఆకర్షితుడనై పలువురు తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమక్షంలో క్యాంప్ కార్యాలయంలో బిఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దార్ల బాస్కర్, తమ్ముడపల్లి పవన్, బూర రాజేష్, కూరెల్లి నాగరాజు,తమ్ముడపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత

**తొర్రూరు రూరల్, జూన్ 30, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతోమంది పేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందని మండలంలోని వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ అన్నారు. శుక్రవారం పథకం ద్వారా గ్రామంలోని దడిగల రమేష్‌కు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సిఎం కేసిఆర్ ఆర్థిక స్తొమత లేక అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబానికి మేలు జరుగాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేశారన్నారు. మంత్రి దయాకర్‌రావు చొరవతో గ్రామంలోని ఎంతోమంది పేదలకు ఆర్థికంగా చేయూతనందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్, యాదగిరి, మల్లేష్, రాంబాబు, రామన్న, సుధాకర్, వీరన్న, భద్రు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరహా ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆదివరహా స్వామి ఆలయ అభివృద్ధికి పెద్దపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ టి.వెంకటేశ్వర్ రావు 30వేల రూపాయల విరాళాన్ని శుక్రవారం అందించారు. దాత వెంకటేశ్వర్ రావుకు ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇనగంటి ప్రేమలతోపాటు ఆలయ డైరెక్టర్లు, నాయకులు ఇనగంటి రామారావు, ఇనగంటి భాస్కర్ రావు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సాన రామక్రిష్ణా రెడ్డి, బొల్లపల్లి శంకర్ గౌడ్, గడప క్రిష్ణమూర్తి, ముత్యాల దామోదర్, వైనాల రాజు, డాక్టర్ విజయ్ కుమార్, తాటికొండ శంకర్, కోలేటి చంద్రశేఖర్, మచ్చగిరి రాము, శరత్ కుమార్, సాయి కుమార్ తదితరులున్నారు.

## విశ్వగురువుగా ఎదిగిన భారత్

**తొర్రూరు రూరల్, జూన్30, ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్రమోడి పాలన తొమ్మిదేళ్ళు పూర్తయిన సందర్భంగా తలపెట్టిన మహజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా తొర్రూరు మండలకేంద్రంలో కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు మున్సిపాలిటి పరిధిలో స్వల్పకాలిక విస్తారక్ నియామకం అయిన బిజెపి చైన్నై మహనగర కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలన్ని ఆర్థికమాద్యంలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దిన ఘనత ప్రధాన మోడిదే అన్నారు. కేంద్రప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు అమలుకావాలనే లక్ష్యంతో అంత్యోదయ వ్యక్తి అభివృద్దే లక్ష్యంగా మోడి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చిరువ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు ముద్రాలోన్ ద్వారా ఉత్సాదకరంగా పెంచిన ఘనత బిజెపి ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, జలగం రవి, రాయపురం రాజ్‌కుమార్, కుమ్మరికుంట్ల శివకుమార్, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ మండల అధ్యక్షునిగా వాసు

**నెల్లికుదురు, జూన్ 30, ప్రభాతవార్త**



నెల్లికుదురు నుండి మహబూబ్ జిల్లా కేంద్రానికి ప్రయాణించే ఆటోల యూనియన్‌కు మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా తాను నియామకమైనట్లు మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన తాళ్ళపెల్లి వాసు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ వివరాలను తెలుపుతూ...మండల ఉపాధ్యక్షులుగా మెరుగు యాకన్న, ప్రధాన కార్యదర్శిగా భూపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గుగులోతు వెంకన్న, మద్దెల సారయ్య, వద్ది కమలాకర్, మాలోతు చక్రు,గోపగాని యాకయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికయ్యింది. శుక్రవారం జరిగిన సమావేశంకు ముఖ్య అతిథులుగా డాక్టర్ టి.వెంకటేశ్వర్ రావు, బాబు రావు హాజరయ్యారు. కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా సాన రామక్రిష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ పెద్ద గంధం విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ముస్త్యాల దామోదర్, పినన్ రెడ్డి కిషన్ రెడ్డి, సార్వీస్ చైర్మన్‌గా ముచ్చగిరి రాము, సహాయ కార్యదర్శిగా తిమ్మ రాజు శరత్ కుమార్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌గా ఇనగంటి భాస్కర్ రావు, ఇనగంటి రామారావు, బొల్లపల్లి శంకర్ గౌడ్, కోలేటి చంద్రశేఖర్, బొజ్జ రాజాసాగర్ కార్యక్రమంలో కార్యక్రమంలో సభ్యులు గడప క్రిష్ణమూర్తి, వైనాల రాజు, తాటికొండ శంకర్, శవ్వ శంకర్, రామగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముల్మూరి శ్రీనివాస్, సభ్యులు మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణ రెడ్డి, పెద్దపల్లి లయన్స్ క్లబ్ సభ్యులుసంపత్ రావు, అశోక్ కుమార్ తదితరులున్నారు.

# తొర్రూరు వార్త



## డోర్నకల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**నర్సింహులపేట, జూన్ 30, ప్రభాతవార్త**



రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండలంలోని గోపతండ ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్ అన్నారు. శుక్రవారం గోపా తండాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రునాయక్ గెలుపును ఎవ్వరు ఆపలేరన్నారు.ఖమ్మంలో రేపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు బారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అక్రమ అరెస్టులతో ప్రజాపోరాటాలు అపలేరు

**నర్సింహులపేట,జూన్ 30, ప్రభాతవార్త**



అక్రమ అరెస్టులతో ప్రజాపోరాటాలు అపలేరని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మహబూబ్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటిఆర్ వస్తుండటంతో ముందస్తుగా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని, అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం భారతదేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పె మీకు భయం ఎందుకని ప్రశ్నించారు ? ఎన్ని అరెస్టులు చేసినా రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ బొబ్బ సామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌కు ఘనంగా సన్మానం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ శ్రీధర్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొగర్రాయి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు, నాల్గవ వార్డు సభ్యులు గడ్డం అనిల్ గౌడ్, రమేష , శ్రీనివాస్, సాయి నవదీప్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబాలి లీడరైతది బాస్...

### కితాబిచ్చిన మంత్రి కెటిఆర్

గంగారం, జూన్ 30, ప్రభాతవార్త

తాను అడిగిన ప్రశ్నలకు తడుముకోకుండా మాట్లాడిన గిరిజన మహిళను రాష్ట్ర ఐటి, మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్ తనదైన బాణీలో ప్రశంసించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగింది. మహబూబాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన పోడు రైతులకు హక్కుపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కెటిఆర్ మధ్యాహ్న భోజనం చేస్తున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. లంబాడ గిరిజన మహిళల మధ్యన కూర్చొని భోజనం చేస్తున్న కెటిఆర్ తన పక్కనే కూర్చొని భోజనం చేస్తున్న గంగారం మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన అంబాలితో మాట్లాడుతూ మీరు పొద్దంతా చెమటోడ్చి పని చేస్తారు కదా అని ప్రశ్నించాడు. దానికి ఆమె వెంటనే సమాధానం ఇస్తూ అలా కష్టపడితేనే కదా సార్ రైతు బాగుపడేది అనడంతో అక్కడున్న వారి నవ్వుల మధ్య ఈమె లీడరైతది బాస్... అంటూ మంత్రి కామెంట్ చేసారు. ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# ఇండ్ల స్థలాలు, ఇండ్లు కోసం పోరుకు సిద్ధం

### -ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### -ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

### -రెవెన్యూ కార్యాలయానికి పలు సమస్యలతో వెల్లువెత్తిన వినతులు



వాజేడు ప్రభాతవార్త:

ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాజేడు మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివర మాట్లాడుతూ.. నిరుపేదలకు జీవో నెంబర్ 58 ప్రకారం ఇల్లు ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద రూ.5లక్షలు కేటాయించాలని, కేంద్రం 10 లక్షలు కలిపి 15 లక్షలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్స్ రాక మండలంలో అర్హులైన వారు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, అధికారులు స్పందించి అర్హులైన వారికి పింఛన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో పోడు సాగుదారులకి మరోసారి నిరాశ మిగిలిందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. పోడు భూములకు పట్టాల పంపిణీలో పోడు సాగుదారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. మండలంలో 166 మందికి మాత్రమే పోడు హక్కు పట్టాలు ఇచ్చారని, మిగతా 2000 మంది పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వకుండా భూములకు వెనక్కి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని, పోడు సాగుదారులు భూములను లాక్కోవాలని చూస్తే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. నేలలు గడుస్తున్నా తునికాకు బోనస్ పంపిణీ చేయకుండా అధికారులు అలసత్వం చేస్తూ ప్రజలకు రావాల్సిన డబ్బును కొల్లగొట్టేందుకు చూస్తున్నారని, వెంటనే తునికాకు బోనస్ డబ్బులు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని లేనియెడల, ఫారెస్ట్ కార్యాలయాలను ముట్టడిస్తానని హెచ్చరించారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు పలు వినతులతో కూడిన దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సంబశివ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడారు. నాయకులు దబ్బాకట్ల లక్ష్మయ్య, కొప్పుల రఘుపతిరావు, ఎండి.దావుద్, పొదిల్లా చిట్టిబాబు, గుగ్గిల్ల దేవయ్య, బచ్చల కృష్ణబాబు, పూనెం విజయ్, చిన్న, పెదం రమాదేవి, వాడం చంటి, తోలేం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ మృతి పట్ల సంతాపం



గూడూరు, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సూత్రపు హరీష్ మృతి పట్ల మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్, గూడూరు మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. ఫొటోగ్రఫీ వృత్తిరీత్యా హనమకొండలో ఉంటున్న హరీష్ పట్ల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా శుక్రవారం సీతానాగారం గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరైన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు ఆయన మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం హరీష్ కుటుంబ సభ్యులకు రూ.20వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం రమేష్‌తో పాటు గంగుల గిరి, షెక్ ఆశి, సిహెచ్ లక్ష్మణ్, వెంకట్, ప్రభాకర్, బాలచందర్, శ్రీరాం, లాలాసింగ్, సాయి, సురేష్, మంగీలాల్, ముఖేష్, కిరణ్, శ్రీధర్, స్వామి, శరత్, సతీష్, అనిల్ పాల్గొన్నారు.

## జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలి

గూడూరు, జూన్ 30, ప్రభాతవార్త

గూడూరులో జూలై 1న టిపిఎస్‌సి గ్రూప్-4 పరీక్షలు ఉన్నందును పట్టణంలోని, మండలంలోని అన్ని జిరాక్సు సెంటర్లు మూసి ఉంచాలని తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం స్వయంగా కొన్ని జిరాక్స్ సెంటర్లను సందర్శించిన తహసిల్దార్ వారికి ఆదేశాలు జారీ చేసారు. గూడూరులోని మూడు కేంద్రాల్లో గ్రూప్-4 పరీక్షలు జరుగుతున్నందున మండలంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు, జిరాక్స్ మిషన్లు ఉన్న ఇతర దుకాణదారులు తమ దుకాణాలు మూసి వేయాలని ఆదేశించారు. పరీక్షలు జరిగే 1వ తేదీ నాడు సాయంత్రం 6 గంటల వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని తెలిపారు. దీనిని అతిక్రమించి జిరాక్స్ మిషన్లు ఉన్న దుకాణాలను తెరిచి ఉంచితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గోపా ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానం

గంగారం, జూన్ 30, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన మండలంలోని పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన ప్రవళికను గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈమేరకు నిర్వహించిన కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని 16 మండలాల్లో పాఠశాల, కళాశాలల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన గౌడ విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, గోల్డ్ మెడల్స్, షీల్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రవళికగౌడ్‌ను కూడా సత్కరించిన గోపా ప్రతినిధులు ప్రశంసాపత్రం అందజేసారు. కార్యక్రమంలో గోపా రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల రమేష్‌బాబు, కార్యదర్శి బండి సాయన్న, బిక్కి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీను, కంకటి ముక్తేశ్వర్, ముత్యం వెంకన్న, కూనూరి అశోక్, గద్దం శ్రవణ్, మహేందర్ పాల్గొన్నారు.



## చుంచుపల్లిలో రాత్రివేళలో అక్రమ ఇసుక దందా

### -నిద్ర వ్యవస్థలో టీఎస్‌ఎండీసీ అధికారులు

మంగపేట రూరల్, ప్రభాతవార్త :



మంగపేట మండలం చుంచుపల్లిలో గిరిజన ఇసుక క్వారీలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళలో ఇసుకను గోదావరి నుండి జేసీబీల సహాయంతో టిప్పర్ లారీలలో లోడ్ చేస్తూ పగలు, రాత్రి అనే తేడా లేకుండా గోదావరి వడ్డుపై డంపింగ్ చేస్తున్న అక్కడ టీఎస్ఎండీసీ అధికారులు, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, అలాగే ఇసుక రీచ్‌లో ఎటువంటి సీసీ కెమెరాలు కూడా అధికారులు పెట్టలేదని, రైతు వారికి ఇంట్లోకి మట్టి తోలుకోవడానికి అనుమతులు ఇవ్వని ఎంఆర్వో చుంచుపల్లి ఇసుక రీచ్ విషయంలో మాత్రం నోరు మెదపడం లేదంటే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వెంటనే అక్రమంగా డంపింగ్ చేస్తున్న ఇసుక రీచ్ విషయంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఇకనైనా అధికారులు సక్రమంగా విధులు నిర్వహించి ఇసుక క్వారీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడిపించాలని ఆయన అన్నారు.

## ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి

రాయపర్తి, జూన్ 30, ప్రభాతవార్త

జులై 2న ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం బహిరంగ సభకు ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని రాహుల్‌గాంధీ సమక్షంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎన్ఆర్ఐ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

రాయపర్తి, జూన్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రార్థన సమయంలోని పాఠశాలకు విచ్చేసి ప్రార్థన విధానాన్ని పరిశీలించారు. పఠనోత్స వ కార్యక్రమాన్ని పరిశీలించారు. పాఠశాలలోని మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మాణం అవుతున్న వాటిని పరిశీలించారు. మిడ్ డే మీల్స్ రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర ఉమాదేవికి సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు రావుల భాస్కర్‌రావు, శిపురం వీరభద్రశర్మ, గుగులోతు సునిత, గాదె ప్రవీణ్‌రెడ్డి, గాండ్ల మమత కడగాయల రోహిణి, దేవేందర్, ప్రభాకర్, శోభ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం

**- బీసీలకు లక్ష రూ. పథకంలో 4409 మంది అర్హులుగా గుర్తింపు**

**- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



**నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త**

పేద ప్రజల అభ్యున్నతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిడివోలు వరంగల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమీక్షలో ముఖ్యంగా ఇటీవల ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన బీసీ కులవృత్తులకు సంబంధించిన లక్ష రూపాయల పథకం గుర్చి చర్చించారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నియోజకవర్గ వ్యాప్తంగా 4409 మంది లబ్ధిదారులకు అర్హులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరికి త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా దశల వారిగా యూనిట్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గానికి 1100 యూనిట్ల దళితబంధు యూనిట్లను ఇటీవల ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ దళితబందు పథకానికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ త్వరలో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలియచేయడం జరిగిందన్నారు. పై సమీక్షలో జడ్పివైస్ చైర్మన్, జడ్పిఫ్లోర్‌లీడర్ ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎస్సీ, కార్పొరేషన్, ఈడీ, సంబంధిత అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన కలెక్టర్



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 30 ప్రభాతవార్త :**

డివిజన్‌కేంద్రంలోని గ్రూప్4 పరీక్షలు నిర్వహించే మోడల్‌స్కూల్, సెయింట్ మేరీ, లయోలా, సెంట్‌థామస్, దివ్యజ్యోతి, సోషల్‌వెల్పేర్ స్కూళ్లతోపాటు పాల్‌టెక్నికల్ కళాశాల మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలను జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య శుక్రవారం సాయంత్రం 5గంటల నుంచి 7.30గంటల వరకు తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లు సజావుగా ఉండాలని, అధికారులంతా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలన్నారు. పరీక్షాకేంద్రాలు అక్కడక్కడ ఉండడం చేత పరీక్షలు రాసే అభ్యర్థులు రెండుగంటలు ముందే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని తెలిపారు. అదేవిధంగా సొంత వాహనాలపై పరీక్షా కేంద్రాలకు వస్తే బాగుంటుందని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, దేవాసింగ్, ఆర్ఐ అర్జున్, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-4 పరీక్షరాసే అభ్యర్థులకు హెల్ప్‌డెస్క్ సెంటర్ల ఏర్పాటు




**జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న గ్రూప్-4 పరీక్షా సెంటర్ల వివరాలను తెలిపేందుకు గాను హెల్ప్‌డెస్క్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రజిత తెలిపారు. ఈసందర్భంగా రజిత మాట్లాడుతూ జులై 1(శనివారం) రోజున నిర్వహించే గ్రూప్-4 పరీక్షా సెంటర్ల వివరాలను తెలియపరిచేందుకుగాను పట్టణంలో నాలుగు హెల్ప్‌డెస్క్ సెంటర్లు బస్టాండ్ చౌరస్తా, బస్టాండ్ ప్రాంగణం, సిద్దిపేట రోడ్డులోని నెహ్రూపార్క్, రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రూప్ 4 పరీక్ష రాసే అభ్యర్థులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రిటైర్డు ఎంపీడీవో హత్యకేసులో ముగ్గురి రిమాండ్

**జనగామ, జూన్ 30 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం పోచన్నపేటకు చెందిన రిటైర్డు ఎంపీడీవో నల్లరామకృష్ణయ్యను హత్యచేసిన సంఘటనలో ముగ్గురు నిందితులను రిమాండ్‌చేసినట్లు డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. భూములకు సంబంధించిన విషయంలో తరుచు ఇబ్బందులు పెడుతున్న సందర్భాలలో నల్ల రామకృష్ణయ్యను హత్యచేయించిన పస్తం జలంధర్, గట్టు మల్లేశ్, పస్తం పెద్ద ఉప్పలయ్యలను శుక్రవారం రిమాండ్ చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. అనంతరం డీసీపీ పి.సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నల్లా రామకృష్ణయ్య హత్యకేసులో ఎవరి ప్రమేయం ఉనప్పటికీ నిష్పక్షపాతంగా కేసు దర్యాప్తు చేయబడుతుందన్నారు. ముఖ్యంగా ఈ కేసు సీపీ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నట్లు వారు తెలిపారు.

# అభివృద్ధి పనులు ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలి

**రాయపర్తి, జూన్ 30, ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలిసేలా నాయకులు అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహానాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ ఇంచార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మండలంలోని గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో రాయపర్తి, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతుబందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజారాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి.నయిమ్, గబ్బెట బాబు, సతీష్, మార్గం సారంగం, వివిధ గ్రామాల పార్టీ ఇంచార్జిలు తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, ఎండి ఉస్మాన్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, నాగపూరి రాంబాబు, జాజునాయక్, చెవ్వకాశి, సంకినేని ఎల్లస్వామి, బండి కుమార్ పాల్గొన్నారు.



## ఉప్పల్‌లో సాయిచంద్ చిత్రపటానికి నివాళి

**కమలాపూర్ జూన్30 ప్రభాతవార్త:**

మండలంలోని ఉప్పల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ ప్రజా గాయకుడు సాయి చంద్ గుండె పోటుతో అకాల మరణం చెందగా ఆయన మనుస్సుకు శాంతి కలగాలని శుక్రవారం ఆయన చిత్రపటానికి కోవ్వోత్తులతో నివాళులు అర్పించి రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మొదటి ఎంపిటిసి సభ్యులు ఎర్రబెల్లి సంలత్ రావు, కో ఆప్షన్ సభ్యులు చోట మియా, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల రాజు, మండల పార్టీ నాయకులు నాయిని శ్రీనివాస్, రాజమౌళి, పాలవెని రవి, యూత్ అధ్యక్షులు రఘు, ఉపెందర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రజకుల చిరకాల కోరిక తీర్చిన సీఎం కేసీఆర్

**నడికూడ,ప్రభాతవార్త:**

సీఎం కేసీఆర్ రజకుల చిరకాల కోరిక తీర్చారని ప్రతి రజకుడు పాలాభిశేకం చేసి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలపాలని నడికూడ గ్రామ మాజీ ఎంపిటిసి,బీఆర్ఎస్ నడికూడ మండల అధ్యక్షుడు,తెలంగాణ రజక సంఘాల సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు,రాష్ట్ర కో కన్వీనర్ దుర్శెట్టి చందు రజకులకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలలో బట్టలు ఉతికే కాంట్రాక్టులు రజక సొసైటీలకు మాత్రమే ఇవ్వాలని నిర్ణయం తీసుకుని తదనుగుణంగా శుక్రవారం జీవో విడుదల చేయనైనది.ఈ సందర్భంగా యావత్ రజక సమాజం ముఖ్యమ oత్రి కేసీఆర్,రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌లకు మరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ లకు రజక సమాజం రుణపడి ఉంటామని తెలిపారు.శనివారం రోజు ప్రతి రజకుడు ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్‌లకు పాలాభిశేకం చేసి కృతజ్ఞతలు తెలిపాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఎల్కతుర్తి జూన్30 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో భారత కమ్యునిస్టు పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల పార్టీ కార్యదర్శి ఉట్కూరి రాములు అధ్యక్షతన కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు అంబాల పట్నం స్వామి, మర్రిపల్లి తిరుమల, మర్రి విజయ్, పాటి సావిత్రి, కందుల కవిత, గడ్డం లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో తిమ్మంపేటవాసికి డాక్టరేట్

**దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త**

కాకతీయ యూనివర్సిటీ గణితశాస్త్ర విభాగంలో పరిశోధన చేసినందుకు గాను దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఆళ్ల రవికుమార్‌కి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫేసర్ పి.మల్లారెడ్డి శుక్రవారం రవికుమార్‌కు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. సమ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ వేవ్ ప్రాగేషన్ ఇన్ మైక్రో ఎలాస్టిక్ సాలిడ్స్ అనే అంశంపై కేయూ గణిత శాస్త్ర విభాగాధిపతి డా.కె.సోమయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లలో ఆరు పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా రవికుమార్ సహోపాధ్యాయులు, స్నేహితులు ఆయనకు అభినందనలు తెలిపారు.